News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :270 | ఖమ్మం | గురువారం నవంబర్ 14, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే
# పట్నం అరెస్ట్!



### హైదరాబాద్ ఫిలింనగర్‌లోని నివాసం వద్ద అదుపులోకి..

- ఆయనను సూత్రధారిగా పేర్కొన్న పోలీసులు
- 14 రోజుల రిమాండ్ విధించిన కొడంగల్ కోర్టు
- కేటీఆర్ ఆదేశాలతో ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నారని అభియోగం
- సురేశ్‌ను ముందుంచి స్థానికులతో దాడికి ప్రణాళిక రచించారని ఆరోపణ
- రిమాండ్ నివేదికలో కీలక అంశాల నమోదు



### నిందితుల్లో 19 మందికి భూమే లేదు

- లగచర్ల దాడిలో కుట్ర కోణం
- ఐజీ సత్యనారాయణ వెల్లడి



దుద్యాల మండలం లగచర్ల దాడి ఘటనలో కుట్రకోణం దాగి ఉందని, ఈ మొత్తం వ్యవహారం వెనుక మాజీ ఎమ్మెల్యే పట్నం నరేంద రోరెడ్డి పాత్ర ఉందని, అందుకే ఆధారాలతో ప్రధాన నిందితుడిగా

వివరాలు 2లో..

## లగచర్ల ఘటన..
# బీఆర్ఎస్ కుట్ర



- కొడంగల్‌ను అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించారన్న డిప్యూటీ సీఎం
- పరిశ్రమలు రావాలంటే భూసేకరణ జరగాలన్న భట్టివిక్రమార్క
- దాడులు సమస్యలకు పరిష్కారం కాదన్న ఉపముఖ్యమంత్రి

లగచర్లలో కావాలనే కుట్రపూరితంగా కలెక్టర్‌పై బీఆర్ఎస్ శ్రేణులు దాడి చేశాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వెనుకబడిన కొడంగల్‌ను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారన్నారు. తెలంగాణ పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తేనే ప్రపంచంతో పోటీ పడగలదన్నారు. పరిశ్రమలు రావాలంటే భూసేకరణ జరగాలని, అందుకే పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఫార్మా సిటీ కోసం భూమి కోల్పోతున్న రైతుల బాధను తాము అర్థం చేసుకోగలమన్నారు. అందుకే వారికి మెరుగైన ప్యాకేజీతో పాటు పరిశ్రమలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

వివరాలు 2లో..

## బతుకమ్మ కుంటలో ఇక కూల్చివేతలు చేపట్టబోం



- అంబర్ పేటలో రంగనాథ్ పర్యటన
- బతుకమ్మ కుంట పునరుద్ధరణపై స్థానికులతో చర్చ
- 16 ఎకరాల కుంట ప్రస్తుతం 5 ఎకరాలకు కుచించుకుపోయిందని వ్యాఖ్య

బతుకమ్మ కుంటలో ఇకపై కూల్చివేతలు చేపట్టబోమని హైడ్రా చీఫ్ రంగనాథ్ పేర్కొన్నారు. బుధవారం నాడు అంబర్ పేటలో పర్యటించిన ఆయన... బతుక మ్మ కుంటను సందర్శిం చి

వివరాలు 2లో..

## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్



- చంద్రబాబును డైనమిక్ నేతగా అభివర్ణించిన బ్రిటీష్ హైకమిషనర్
- టెక్నాలజీ పట్ల అనురక్తి ఉన్న నాయకుడని కితాబు
- చంద్రబాబును కలవడం సంతోషదాయకమని వెల్లడి

వివరాలు 2లో..

## చివరి ధాన్యం గింజ వరకూ కొంటాం

- ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవాల్సిన అవసరం లేదు
- రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా
- అన్నదాతలను ఇబ్బంది పెడితే ఎస్మా.. మిల్లర్లు, వ్యాపారులకు హెచ్చరిక



రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రానున్న వారం, పది రోజుల్లో ధాన్యం పెద్దఎత్తున కొనుగోలు కేంద్రాలకు

వివరాలు 2లో..

## అసభ్య పోస్టులు పెట్టినవారిపై కేసులు పెడితే తప్పేంటి?



- సోషల్ మీడియాలో ఏమైనా చేయొచ్చనుకుంటే కుదరదు
- అలాంటి వారిని చట్టం ముందు నిలబెట్టాల్సిందే
- న్యాయమూర్తులను సైతం వదలకుండా పోస్టులు పెట్టారు
- అసభ్యకర పోస్టులు పెడుతూ భయబ్రాంతులకు గురిచేస్తున్నారు
- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు
- పిల్ దాఖలు చేయడంపై అభ్యంతరం

సామాజిక మాధ్యమాల్లో అసభ్య, అనుచిత, అభ్యంతరకర పోస్టులు పెడుతున్న వారిపై పోలీసులు కేసులు నమోదు చేయడంలో తప్పేముందని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేసులు నమోదు చేయకుండా పోలీసులను నిలువరించలేమని తేల్చిచెప్పింది. అసలు కేసులే నమోదు చేయకుండా పోలీసులను ఆదేశిస్తూ బ్లాంకెట్ ఉత్తర్వులు ఇవ్వలేమంది. సోషల్ మీడియా వేదికగా ఏమైనా చేయొచ్చనుకుంటే కుదరదని హెచ్చరించింది. అలాంటి వారిని చట్టం ముందు నిలబెట్టాల్సిందేనంది. ఇష్టారాజ్యంగా అభిప్రాయాలు వ్యక్తం చేసేందుకు, దుష్ప్రచారాలకు సోషల్

వివరాలు 2లో..

## రెండేళ్లలో ట్రైబల్ యూనివర్సిటీని పూర్తిచేస్తాం



- విభజన చట్టంలో పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలపై బుచ్చయ్య చౌదరి, బోండా ఉమ ప్రశ్నలు
- వివరంగా సమాధానమిచ్చిన మంత్రి నారా లోకేశ్
- 2019లో నిర్ణయించిన స్థలంలోనే సెంట్రల్ వర్సిటీని పూర్తిచేస్తామని హామీ
- తమకు పేరొస్తుందన్న ఉద్దేశంతోనే గత ప్రభుత్వం స్థలం మార్చిందని విమర్శ
- అభివృద్ధి వికేంద్రీకరణ అంటే రూ. 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకోవడం కాదని పరోక్షంగా జగన్‌పై విమర్శ

వివరాలు 2లో..

## కేటీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు ఫోన్ రికార్డింగ్ ఉంది



- నిందితుడు సురేశ్‌తో మాజీ ఎమ్మెల్యే 42 సార్లు మాట్లాడినట్లు తెలిసిందన్న మంత్రి
- ఈ ఘటన వెనుక ఎంత పెద్దవాళ్లు ఉన్నా ఉపేక్షించేది లేదన్న మంత్రి
- కలెక్టర్ మీద దాడికి పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరిక

వివరాలు 2లో..

## ప్రజల తిరుగుబాటే.. ఎవరి కుట్రా లేదు

- కొడంగల్ రగలడానికి సీఎం అనాలోచిత నిర్ణయాలే కారణం
- ఫార్మా విలేజ్ పేరిట ఆయన కుటుంబ సభ్యులకు భూసంతర్పణ
- పట్నం నరేందర్‌రెడ్డిని, రైతులను బేషరతుగా విడుదల చేయాలి: కేటీఆర్ డిమాండ్



"ఫార్మా రంగాన్ని విస్తరించాలన్న ఉద్దేశంతో... భారాస ప్రభుత్వ హయాంలో దాదాపు 14 వేల ఎకరాలను మేం సేకరించాం. భూములిచ్చిన రైతులకు ప్లాట్లు ఇచ్చేలా ఏర్పాటు చేశాం. ఆ ఫార్మాసిటీని కాదని... ఫార్మా విలేజ్‌ల పేరిట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగానే కొడంగల్ రగులుతోంది.

వివరాలు 2లో..

## రూ.11,498 కోట్లతో విశాఖలో తొలిదశ మెట్రో

కేంద్ర అనుమతులు రాగానే పనులు ప్రారంభం

శాసనసభలో మంత్రి నారాయణ



కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖ ప్రాంత ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు,

వివరాలు 2లో..

## బుల్డోజర్ చర్యలపై సుప్రీంకోర్టు సీరియస్..

### నోటీసు ఇవ్వకుండా కూల్చివేతలు చేయవద్దని ఆదేశాలు

- బుల్డోజర్ న్యాయంపై దేశవ్యాప్తంగా చర్చ
- నిర్మాణాల కూల్చివేతకు 15 రోజుల ముందు నోటీసులు ఇవ్వాల్సిందేనన్న సుప్రీంకోర్టు
- నోటీసులను రిజిస్టర్డ్ పోస్టులో పంపడంతోపాటు నిర్మాణం వెలుపల అంటించాలని ఆదేశాలు
- నిర్మాణాలను ఎందుకు కూల్చివేస్తున్నదీ స్పష్టమైన కారణం తెలపాలన్న ధర్మాసనం
- రాజ్యాంగ పరిరక్షణకు పౌర హక్కుల పరిరక్షణ చాలా అవసరమని స్పష్టీకరణ
- రూల్ ఆఫ్ లాను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు

వివరాలు 2లో..



# పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టు

వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో అధికారులపై జరిగిన దాడి కేసు రాజకీయ మలుపు తిరిగింది. దాడికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, భారాస నేత పట్నం నరేందర్‌రెడ్డిని సూత్రధారిగా పేర్కొన్న పోలీసులు ఆయన్ని అరెస్టు చేసి, జైలుకు తరలించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇచ్చిన ఆదేశాలతోనే... నరేందర్‌రెడ్డి కుట్రకు వ్యూహరచన చేశారని, తన అనుచరుడు బోగమోని సురేశ్‌ను వినియోగించుకొని మిగిలిన నిందితులను రెచ్చగొట్టినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని ఇంటి వద్ద పట్నం నరేందర్‌రెడ్డిని బుధవారం ఉదయం 7.02 గంటలకు అరెస్ట్ చేశారు. అనంతరం 9.30 గంటల సమయంలో పరిగిలోని సీఐ కార్యాలయంలోని క్యాంపునకు తరలించారు. అక్కడ హైదరాబాద్ మల్టీజోన్–2 ఐజీ సత్యనారాయణ ఆధ్వర్యంలోని పోలీసుల బృందం మధ్యాహ్నం 1:40 గంటల వరకు విచారించింది. ఈ కేసులో మంగళవారం 16 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు... బుధవారం పట్నం నరేందర్‌రెడ్డితోపాటు బోగిమోని మహేష్, బేగరి విశాల్, నీరేటి సాయిలు, నీరేటి రమేష్‌లను అరెస్టు చేశారు. వీరందరికీ కొడంగల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. పరిగి ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించారు.

### సురేశ్‌తో 84సార్లు సంభాషణ

విచారణ క్రమంలో కేటీఆర్ పాత్ర గురించి నరేందర్‌రెడ్డి వాంగ్మూలం ఇచ్చినట్లు పోలీసులు తమ రిమాండ్ నివేదికలో పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలన్న కేటీఆర్ ఆదేశాల మేరకే సురేశ్‌ను పురమాయించారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నరేందర్‌రెడ్డి సెల్‌ఫోన్‌ను పోలీసులు జప్తు చేశారు. అందులోని కాల్‌డేటా రికార్డర్(సీడీఆర్)ను సమగ్రంగా విశ్లేషించేందుకు న్యాయస్థానం అనుమతి కోరారు. సెప్టెంబరు 1వ తేదీ నుంచి దాడి జరిగిన రోజు వరకు సురేశ్‌కు నరేందర్‌రెడ్డికి మధ్య 84 ఫోన్‌కాల్స్ సంభాషణల్ని గుర్తించారు. ఈ నెల 2–9 తేదీల మధ్య అత్యధికంగా 34 కాల్స్ ఉన్నాయని, దాడి జరిగిన రోజు మాత్రం ఒకసారే సంభాషణ జరిగినట్లు తేల్చారు.

### వనరులు సమకూర్చారని ఆరోపణ

కలెక్టర్ బృందంపై దాడి కుట్రకు వ్యూహరచనలో నరేందర్‌రెడ్డి కీలకపాత్ర పోషించారని, అందుకు అవసరమైన ఆర్థికవనరులతోపాటు నైతిక మద్దతును ఆయనే సమకూర్చారని రిమాండ్ నివేదికలో పోలీసులు ప్రస్తావించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనేది ఈ కుట్ర వెనక ఉద్దేశంగా పేర్కొన్నారు. ఈ క్రమంలోనే దుద్యాల మండలంలోని హకీంపేట, పోలేపల్లి, రోటిబండతండ, పులిచెర్ల తండా, లగచర్లకు చెందిన రైతులను సురేశ్ రెచ్చగొట్టారన్నారు. భూసేకరణ నిమిత్తం అధికారులు గ్రామాల్లోకి సర్వే చేయడానికి వచ్చినా, ప్రజాభిప్రాయ సేకరణ చేసినా దాడి చేసేలా పురిగొల్పారని, ఈ విషయంలో పార్టీ అగ్రనేతలు మద్దతుగా ఉంటారంటూ సురేశ్ గ్రామస్థులకు నూరిపోశారని నివేదికలో పేర్కొన్నారు. చంపాలనే ఉద్దేశంతోనే అధికారులపై నిందితులు దాడికి పాల్పడినా, వారు గాయాలతో తప్పించుకున్నారని, ప్రజాస్వామ్యయుతంగా ఉన్న రాష్ట్రంలో ఇలాంటి కుట్రలు తీవ్ర ఆందోళన కలిగించేలా ఉన్నాయని రిమాండ్ రిపోర్టులో నమోదు చేశారు.

పట్నం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని ఆయన ఇంటి వద్ద బుధవారం ఉదయం అరెస్టు చేస్తున్న పోలీసులు

### పోలీసు వాహనంలో వెళ్తూనే మాట్లాడే యత్నం

కొడంగల్ కోర్టుకు పోలీసు వాహనంలో తరలిస్తున్న సమయంలో మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కారు అద్దాలు కిందికి దించి, పోలీసు వాహనాన్ని వెంబడించి వస్తున్న పలువురు మీడియా ప్రతినిధులతో మాట్లాడే ప్రయత్నం చేశారు. లగచర్ల దాడిలో తన ప్రమేయం లేకున్నా అక్రమంగా కేసులో ఇరికించారని ఆయన ఆరోపించారు. నరేందర్‌రెడ్డిని కోర్టులో హాజరుపరుస్తున్న దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించిన ఓ టీవీ ఛానల్ కెమెరామేన్(ఈ–టీవీ కాదు) కెమెరాను పోలీసులు లాక్కొని, అందులోని దృశ్యాలను తొలగించి, కెమెరామేన్‌పై కొడంగల్ ఠాణాలో కేసు నమోదు చేశారు.

# నిందితుల్లో 19 మందికి భూమే లేదు

- మొదటి పేజీ తరువాయి

చేర్చామని హైదరాబాద్ మల్టీజోన్–2 ఐజీ సత్యనారాయణ వెల్లడించారు. బుధవారం ఆయన వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డితో కలిసి వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మాట్లాడారు. మరింత లోతుగా విచారణ చేసి వివరాలు తెలుసుకోవడానికి మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని పోలీసు కస్టడీకి ఇవ్వాలని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. దాడిలో పాల్గొన్న 42 మందిని గుర్తిస్తే, వారిలో 19 మందికి అసలు భూమే లేదని తేలిందన్నారు. ప్రాథమిక విచారణలో ఎన్నో విషయాలు వెలుగులోకి వచ్చాయని, బోగమోని సురేశ్ ఉద్దేశపూర్వకంగానే నమ్మించి... జిల్లా కలెక్టర్‌ను లగచర్ల గ్రామానికి తీసుకెళ్లారన్నారు. అక్కడ పథకం ప్రకారమే కొందరికి మద్యం, డబ్బులు ఇచ్చి దాడికి ప్రేరేపించారన్నారు. పరారీలో ఉన్న వారి కోసం నాలుగు పోలీసు బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు తెలిపారు. దాడిలో పాల్గొన్న వారిని... భూములు కోల్పోతున్న పలువురు రైతులు వారించారన్నారు. తాము అక్రమంగా ఎవరినీ అరెస్టు చేయడం లేదని, దాడితో సంబంధం ఉన్న వారినే ఆధారాలతో గుర్తించి అరెస్టు చేస్తున్నామని తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిలో 35 మందిని విచారణ చేసిన అనంతరం... వారి ప్రమేయం ఏమీ లేదని తేలడంతో వదిలేశామని, ఘటనలో సంబంధం లేనివారు దర్జాగా ఉండొచ్చని భరోసా ఇచ్చారు.

# బుల్డోజర్ చర్యలపై సుప్రీంకోర్టు సీరియస్..

బుల్డోజర్ చర్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ సుప్రీంకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీచేసింది. కూల్చివేతకు 15 రోజుల ముందు భవన యజమానికి నోటీసులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ విషయంలో మార్గదర్శకాలు పాటించాల్సిందేనని పేర్కొంది. రిజిస్టర్ పోస్టులో నోటీసులు పంపడంతో పాటు నిర్మాణం వెలుపల నోటీసులు అంటించాలని తెలిపింది.

ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చేస్తున్నదీ స్పష్టమైన కారణం తెలపాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొంది. కూల్చివేతను వీడియో తీయాలని ఆదేశించింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. రాజ్యాంగ పరిరక్షణకు పౌర హక్కుల పరిరక్షణ చాలా అవసరమని పేర్కొన్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం.. ఏకపక్ష చర్యకు వ్యతిరేకంగా చట్ట నియమాలు తప్పనిసరని, చట్టపరమైన ప్రక్రియ అటువంటి చర్యను క్షమించదని స్పష్టం చేసింది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిపి ఉంటాయని, వారి భవిష్యత్తు, భద్రత కూడా అందులోనే ఉంటుందని కోర్టు పేర్కొంది. నిందితుడు ఒక్కడే అయినప్పుడు ఆ ఇంట్లో నివసించే మిగతా వారికి ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారని ప్రశ్నించింది.

కార్యనిర్వహణ అధికారే న్యాయమూర్తి పాత్ర పోషించి చట్టాన్ని పాటించకుండా ఇంటి కూల్చివేతకు ఆదేశాలిస్తే అది రూల్ ఆఫ్ లాను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. కూల్చివేతల ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘించినట్టు రుజువైతే పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల వేతనం నుంచి వసూలు చేస్తామని తెలిపింది. కూల్చివేతలకు సంబంధించి సంబంధిత వెబ్‌సైట్‌లో నోటీసులను ప్రదర్శించాలని ఆదేశాలు జారీచేసింది. అలాగే, నోటీసులను తప్పకుండా రిజిస్టర్డ్ పోస్టులోనే పంపాలని పేర్కొంది.

### అసలేంటీ బుల్డోజర్ న్యాయం?

ఇటీవలి కాలంలో దేశంలో బుల్డోజర్ న్యాయంపై విపరీతమైన చర్చ జరుగుతోంది. తొలుత ఇది ఉత్తరప్రదేశ్‌లో మొదలైంది. నేరగాళ్లలో భయం పెంచేలా నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులను బుల్డోజర్‌తో కూల్చివేస్తున్నారు. ఈ న్యాయంపై రాజకీయంగా దుమారం రేగుతోంది. సుప్రీంకోర్టు కూడా దీనిని తప్పుబట్టింది. ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటమే అవుతుందని స్పష్టం చేసింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌లు, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల విషయంలో ఇది వర్తించదని తేల్చి చెప్పింది. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని, వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు లేదని స్పష్టం చేసింది. యూపీలో మొదలైన ఈ బుల్డోజర్ న్యాయం ఆ తర్వాత పలు రాష్ట్రాలకు పాకింది. ఇటీవల తెలంగాణలో ఇది విపరీత చర్చకు దారితీసింది.

# రెండేళ్లలో ట్రైబల్ యూనివర్సిటీని పూర్తిచేస్తాం

వచ్చే రెండేళ్లలో ట్రైబల్ యూనివర్సిటీని పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో ప్రకటిం చారు. రాజకీయంగా తమ కు మంచి పేరు వస్తుం దన్న దుగ్ధతో గత ప్రభుత్వ హయాంలో ట్రైబల్ వర్సిటీ స్థలం మార్చి అయిదేళ్లు పనులు ముందుకు సాగ కుండా జాప్యం చేశారని విమర్శించారు. 2019లో నిర్ణయించిన స్థలంలోనే వచ్చే రెండేళ్లలో సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. విభజనచట్టం ప్రకారం పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలపై శాసనసభ్యులు బుచ్చయ్యచౌదరి, బోండా ఉమ అడిగిన ప్రశ్నలకు అసెంబ్లీలో లోకేశ్ సమాధానమిచ్చారు. 2014–19 మధ్య చంద్రబాబునాయుడు అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన సెక్టార్ వైజ్ ఫోకస్ పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అనంతపురం జిల్లాకు కియా తెచ్చారని, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, నెల్లూరులో విండ్ టర్బయిన్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, సెల్‌ఫోన్, ఉభయగోదావరిలో ఆక్వా, ఉత్తరాంధ్ర ఐటీ, మెడికల్ డివైజ్, ఫార్మా పరిశ్రమలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. విభజన చట్టంలో రాష్ట్రానికి కేటాయించిన విద్యాసంస్థలను కూడా వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటుచేశారని, ఐఐటీ తిరుపతికి, ఐఐఎం విశాఖకి, ఎన్ఐటీ తాడేపల్లిగూడేనికి, ట్రిపుల్ ఐటీ కర్నూలుకు, సెంట్రల్ వర్సిటీ అనంతపురానికి కేటాయించారని వివరించారు. అభివృద్ధి వికేంద్రీకరణ అంటే ఇదేనని, 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకోవడం కాదని పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి విమర్శించారు. ఐఐటీ తిరుపతికి ఆగస్టు 9, 2016లోనే భూములు కేటాయించి పనులు ప్రారంభించామని, ఎన్ఐటీ తాడేపల్లిగూడేనికి ఏప్రిల్ 16, 2016లో 172 ఎకరాలు, విశాఖలో ఐఐఎంకు ఏప్రిల్ 16, 2016లో 240 ఎకరాలు భూములు, సెంట్రల్ వర్సిటీ అనంతపురానికి ఏప్రిల్ 16, 2016లో 491 ఎకరాలు, ఐషర్‌కు 255 ఎకరాలు, ట్రిపుల్ ఐటీలకు కూడా అప్పట్లోనే భూములు కేటాయించినట్టు పేర్కొన్నారు. యుద్ధప్రాతిపదికన భూములు కేటాయించడమేగాక, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, పనుల పురోగతిని ఆనాడు ప్రతినెలా ముఖ్యమంత్రి సమీక్షించారని చెప్పారు.

# అసభ్య పోస్టులు పెట్టినవారిపై కేసులు పెడితే తప్పేంటి?

- మొదటి పేజీ తరువాయి

మీడియా వేదిక కాదంది. న్యాయమూర్తులను కూడా ఉపేక్షించకుండా దూషిస్తూ పోస్టులు పెట్టారని గుర్తుచేసింది. పోలీసులు కేసు నమోదు చేయడంపై అభ్యంతరం ఉంటే సంబంధిత వ్యక్తులు ఆ కేసులను కొట్టేయాలంటూ క్వాష్ పిటిషన్లు దాఖలు చేసుకోవాలే తప్ప.. ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) వేయడానికి వీల్లేదంది. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేయడాన్ని ప్రశ్నిస్తూ పాత్రికేయుడు పోలా విజయబాబు దాఖలు చేసిన పిల్‌ను విచారించడానికి నిరాకరించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు మౌఖికంగా స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం కేసులు నమోదు చేస్తోందని, పోలీసుల తీరుపై విచారణ జరపాలంటూ హైదరాబాద్‌కు చెందిన పాత్రికేయుడు, వైకాపా ప్రభుత్వంలో అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన పోలా విజయబాబు హైకోర్టులో పిల్ వేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది, వైకాపా ప్రభుత్వంలో ఏజీగా పనిచేసిన ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపించారు. సామాజిక మాధ్యమంలో పోస్టులు పెట్టిన పౌరుల వాక్‌స్వాతంత్ర్య హక్కును హరించేలా పోలీసు యంత్రాంగం విచ్చలవిడిగా కేసులు పెట్టి, అరెస్టు చేస్తోందన్నారు. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు.

### చట్టం ముందు నిలబెట్టడం తప్పా?

ఈ వాదనలపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. సామాజిక మాధ్యమం వేదికగా 2 వేల మంది దూషణలు చేస్తూ, అసభ్యకర పోస్టులు పెడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని..వారిని పోలీసులు చట్టం ముందు నిలబెడితే తప్పెలా అవుతుందని తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. ఒకే ఉద్దేశంతో వందల మంది అభ్యంతరకర పోస్టులు పెడుతుంటే.. వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం తప్పెలా అవుతుందని నిలదీసింది. ఒకే పద్ధతిలో కేసులు పెడుతోంది పోలీసులు కాదని, సోషల్ మీడియాలోనే ఒకే విధానంలో దురుద్దేశంతో పోస్టులు పెడుతున్నారని వ్యాఖ్యానించింది. కొన్ని సందర్భాల్లో న్యాయమూర్తులను సైతం వదిలిపెట్టడం లేదంది. ఈ వ్యవహారంలో పిల్ దాఖలు చేయడం సరికాదంది. ఈ వ్యాజ్యంలో తగిన ఉత్తర్వులు ఇస్తామని స్పష్టం చేసింది.

# ప్రజల తిరుగుబాటే.. ఎవరి కుట్రా లేదు

- మొదటి పేజీ తరువాయి

తన కుటుంబ సభ్యులకు భూసంతర్పణ చేయాలని సీఎం కుట్ర పన్నుతున్నారు. ఆయన అల్లుడికి చెందిన కంపెనీ విస్తరణ కోసమే ఎస్సీ, ఎస్టీ, పేద బీసీ రైతుల భూములను తీసుకుంటున్నారు. ఫార్మా విలేజ్ వద్దని, తమ భూములను కాపాడాలని కోరుతూ కొడంగల్ రైతులు అందరినీ కలిశారు. సీఎం బిజీగా ఉండటంతో ఆయన సోదరుడిని, మమ్మల్ని, భాజపా వాళ్లను కూడా కలిశారు. కొడంగల్‌లో ఫార్మా విలేజ్‌ని ఆరు నెలల నుంచే ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ప్రజల తిరుగుబాటులో ఎవరి కుట్రా లేదు. పోలీసులు అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, రైతులను బేషరతుగా విడుదల చేయాలి” అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణభవన్‌లో భారాస ఎమ్మెల్యేలు జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, సబితారెడ్డి, కాలేరు వెంకటేశ్, ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ మహమూద్ అలీ తదితరులతో కలిసి బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.“సురేశ్ అనే మా పార్టీ కార్యకర్త తనది ఏడెకరాల భూమి పోతుండడంతో.. కడుపు మండి, అదే విషయాన్ని అడిగారు. భూమి కోల్పోతున్న రైతులు అడగడం తప్పా? సురేశ్ దాడికి పాల్పడినట్లు ఏమైనా ఆధారాలున్నాయా? మా పార్టీ కార్యకర్త సురేశ్... మా పార్టీ నాయకుడైన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో మాట్లాడడం తప్పా? దానికి కేసులు పెడతారా? మీ అనాలోచిత విధానాలను ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా? ఇప్పటికైనా ఫార్మా విలేజ్‌ల నిర్ణయాన్ని వెనక్కు తీసుకోండి. అరెస్టు చేసిన పట్నం నరేందర్‌రెడ్డితో సహా రైతులందరినీ తక్షణమే భేషరతుగా విడుదల చేయాలి. కలెక్టరే స్వయంగా దాడి జరగలేదని చెబుతుంటే.. ఐజీ మాత్రం దాడి జరిగిందంటున్నారు.

# కేటీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు ఫోన్ రికార్డింగ్ ఉంది

లగచర్ల ఘటన సమయంలో నిందితుడు సురేశ్‌తో మాజీ ఎమ్మెల్యే ఒకరు (పట్నం నరేందర్ రెడ్డి) 42 సార్లు మాట్లాడినట్లుగా తెలిసిందని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాట్లాడినట్లు కూడా ఫోన్ రికార్డింగ్ ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన వెనుక ఎంత పెద్దవాళ్లు ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. నల్గొండ జిల్లాలో పర్యటిస్తున్న మంత్రి మీడియాతో మాట్లాడుతూ... దాడులకు దిగిన వారికి మద్దతిస్తామని బీఆర్ఎస్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.గతంలో ఎస్సీల భూములు లాక్కుంటే ఈ తరహా దాడులు చేయలేదన్నారు. మల్లన్న సాగర్ సహా పలు ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ జరిగినప్పుడు తాము కూడా ఇలాగే అడ్డుకుంటే ఆ ప్రాజెక్టులు పూర్తయ్యేవా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మాటలు విని దాడులకు పాల్పడితే పీడీ యాక్ట్ కింద కేసులు పెడతామని హెచ్చరించారు.కారాబాద్ జిల్లా కలెక్టర్ మీద దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ మంత్రి ఆదేశాలతోనే లగచర్లలో ఈ అభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగిందన్నారు. గతంలో రేసింగ్ ఈవెంట్ నిర్వహించినప్పుడు విదేశీ ట్రాన్సాక్షన్స్ జరిగాయని ఆరోపించారు.కలెక్టర్ వెళ్లింది ప్రజాభిప్రాయ సేకరణ కోసమేని... రైతులు అందరూ కలిసి వద్దంటే అక్కడ పరిశ్రమను పెట్టరని స్పష్టం చేశారు. ఈ ఘటనలో కాల్ డేటాను, వాట్సాప్ కాల్ సందేశాలను కూపీ లాగుతామన్నారు. ధాన్యం సేకరణపై మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు ప్రక్రియ కాస్త ఆలస్యమైందన్నారు. వారం రోజుల్లో మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.

# ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్

భారత్ లో బ్రిటన్ హైకమిషనర్ లిండీ కామెరాన్ నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. దీనిపై ఆమె సోషల్ మీడియాలో స్పందించారు. డైనమిక్ నేత, టెక్నాలజీపై బాగా పట్టున్న వ్యక్తి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి, భారతదేశ పురోగతి పట్ల ఆయన విలువైన ఆలోచనల గురించి తెలుసుకోవడం ఈ భేటీ వెనుక ఉద్దేశమని వెల్లడించారు. యూనివర్సిటీల మధ్య ఒప్పందాలు, లోతైన సాంకేతిక పరిజ్ఞానం, గ్రీన్ ఎనర్జీ, ఆరోగ్య సేవల రంగం వంటి అంశాల్లో పరస్పర ప్రయోజనాల దిశగా బ్రిటన్–భారత్ మధ్య భాగస్వామ్యం బలోపేతం చేసుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని లిండీ కామెరాన్ వివరించారు. ఆమె తన ట్వీట్ తో పాటు సీఎం చంద్రబాబును కలిసిన ఫొటోను కూడా పంచుకున్నారు.

# బతుకమ్మ కుంటలో ఇక కూల్చివేతలు చేపట్టబోం

- మొదటి పేజీ తరువాయి

అక్కడి ప్రజలతో మాట్లాడారు. హైడ్రాపై అపోహలు, ఆందోళనలు అక్కర్లేదని హామీ ఇచ్చారు. ఆక్రమించిన స్థలంలో ఉన్న నివాసాలను కూల్చబోమని చెప్పారు. ఖాళీగా ఉన్న ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. స్థానికులతో బతుకమ్మ కుంట పునరుద్ధరణపై ఆయన చర్చించారు. 1962 నాటి రికార్డుల ప్రకారం బతుకమ్మ కుంట 16.13 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదని, కాలక్రమంలో ఆక్రమణలకు గురై ప్రస్తుతం 5.15 ఎకరాలు మిగిలిందని చెప్పారు.ఈ విషయంలో స్థానికులు విజ్ఞప్తి చేయడంతో బతుకమ్మ కుంట ఆక్రమణల తొలగింపు, పునరుద్ధరణ చర్యలు చేపట్టామని హైడ్రా చీఫ్ పేర్కొన్నారు. అయితే, ఆక్రమించిన స్థలంలో ఉన్నప్పటికీ నివాస సముదాయాల జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. ప్రజలు భయాందోళనలు

చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మరోవైపు హైడ్రాపై జరుగుతున్న అసత్య ప్రచారంపైనా రంగనాథ్ స్పందించారు. హైడ్రా ఎఫెక్టుతో నగరంలో రిజిస్ట్రేషన్లు పడిపోయాయని జరుగుతున్న ప్రచారం అంతా వట్టిదేనని కొట్టిపారేశారు. రిజిస్ట్రేషన్లు పెరిగాయని చెప్పడానికి లెక్కలు కూడా ఉన్నాయని వివరించారు.

## లగచర్ల ఘటన.. బీఆర్ఎస్ కుట్ర

- మొదటి పేజీ తరువాయి

ఇళ్లు కోల్పోతున్న వారికి మంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు అమాయక గిరిజనులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై దాడికి ఉసిగొల్పారని మండిపడ్డారు. కలెక్టర్, అధికారులపై దాడిని తాము ఖండిస్తున్నామన్నారు. దాడులు సమస్యలకు పరిష్కారం కాదని గుర్తించాలన్నారు. తమది ఇందిరమ్మ రాజ్యమని, భావవ్యక్తీకరణకు స్వేచ్ఛ ఉందన్నారు. తెలంగాణకు పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేనట్లుగా ఉందని, అందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. అధికారులపై దాడులు చేస్తే వెనక్కి తగ్గుతామని భావిస్తున్నారేమో... కానీ అలా జరగదని స్పష్టం చేశారు. వారి కోసం అమాయక ప్రజలు నష్టపోవాలా? అని ప్రశ్నించారు. ఉద్యమం సమయంలో కూడా అమాయకులను రెచ్చగొట్టి ప్రాణాలు తీశారని ఆరోపించారు.

# రూ.11,498 కోట్లతో విశాఖలో తొలిదశ మెట్రో

- మొదటి పేజీ తరువాయి

పీజీవీఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ‘76.90 కి.మీ. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుపై పంపిన డీపీఆర్ కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వంద శాతం నిధులూ కేంద్రం భరించేలా ప్రతిపాదనలు పంపాం. తొలి దశలో 3 కారిడార్లలో 42 స్టేషన్లతో 46.23 కి.మీ. మేర నిర్మించే ప్రాజెక్టుకు రూ.11,498 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశాం. ఒకటో కారిడార్‌లో స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది కూడలి వరకు(34.4 కి.మీ.), రెండోది గురుద్వారా–ఓల్డ్ పోస్టాఫీస్ వరకు (5.07 కి.మీ.), మూడో కారిడార్‌లో తాటిచెట్లపాలెం –చినవాల్తేరు వరకు(6.75 కి.మీ) పనులు చేయాల్సి ఉంది’ అని మంత్రి తెలిపారు.

### మలి విడతలో భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు..

‘మలి విడతలో కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు 30.67 కి.మీ. మేర 12 స్టేషన్లతో ప్రతిపాదనలు పంపాం. అనుమతులు త్వరితగతిన ఇవ్వాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. మెట్రో మార్గంలో ఎక్కువ క్రాసింగ్స్ వస్తున్నాయని ఎన్డీఏ ప్రజాప్రతినిధులు తెలపడంతో.. ట్రాఫిక్ నిలిచిపోకుండా కార్‌షెడ్ ఎండాడ, హనుమంతవాక, మద్దిలపాలెం, విప్రో జంక్షన్, గురుద్వారా, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, గాజువాక స్టీల్ ప్లాంట్ జంక్షన్‌ల వద్ద టూ లెవల్ మెట్రో, ఫ్లైఓవర్‌లు నిర్మించే ప్రతిపాదనలూ సిద్ధం చేస్తున్నాం’ అని నారాయణ వివరించారు.

### నాటి వైకాపా ప్రభుత్వ చర్యలు కుట్రపూరితం

‘2014 విభజన చట్టంలోని 13వ షెడ్యూలులో పేర్కొన్న ప్రకారం.. 2016లో తెదేపా ప్రభుత్వం విశాఖ రైల్వే ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలకు ఉపక్రమించింది. కొన్ని కంపెనీలు బిడ్లు కూడా దాఖలు చేశాయి. ఈ ప్రాజెక్టుతో పార్టీకి మంచి పేరు వస్తుందని గత వైకాపా ప్రభుత్వం కుట్రపూరితంగా పనులు నిలిపేసింది. భోగాపురం వరకూ పొడిగింపు సాకుతో పనులు ముందుకు సాగనీయలేదు’ అని మంత్రి వివరించారు.

# చివరి ధాన్యం గింజ వరకూ కొంటాం

- మొదటి పేజీ తరువాయి

వస్తుందని.. కీలకమైన ఈ సమయంలో అందుకు అనుగుణంగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసేలా చూడాలని స్పష్టం చేశారు. చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు. తక్కువ ధరకు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో అటు మిల్లర్లు కాని, ఇటు వ్యాపారులు కాని ఇబ్బంది పెడితే సహించేది లేదని.. ఎస్మా ప్రయోగిస్తామని హెచ్చరించారు. మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. రాష్ట్రంలో ఖరీఫ్ ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్, ఇన్‌ఛార్జ్ మంత్రులు, ప్రభుత్వ సలహాదారులతో సీఎం విడివిడిగా టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. జిల్లాలవారీగా పరిస్థితుల్ని అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా సమీక్షలు నిర్వహించాలని జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులను ఆదేశించారు.

## గణపతి ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు విరాళమిచ్చిన కొప్పుల చంద్రశేఖర్



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం అర్బన్: రామన్నపేటలోని మారుతీ నగర్ లో స్వయంభు శ్రీ విజయ గణపతి మందిరం నిర్మాణానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రూ.50 వేల విరాళం ఇచ్చి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. బుధవారం శ్రీ విజయ గణపతి మందిరం శంకుస్థాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు రూ. 50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని.. విఘ్నాలు తొలగించే ఆ వినాయక ఆలయ నిర్మాణానికి తన వంతుగా సాయం చేసే అవకాశం రావడం అదృష్టమని అన్నారు. భవిష్యత్తులోనూ తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు దిద్దుపూడి వెంకటేశ్వరరావు, నిరంజన్, నాయకులు నరేష్, సుదీర్, శ్రీనివాసరావు, వాస్తు సిద్ధాంతి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం కృషితో యువత : బిఆర్ఎస్ రాజగోపాల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నవీన్



నవంబర్ 13 (సికె న్యూస్) చేగుంట :మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో పట్టణ కేంద్రంలో బుధవారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన టీ కేఫ్ టీ పాయింట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ యువత నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు ప్రైవేట్ రంగ సంస్థలు, స్వయం ఉపాధి రంగాలను ఎంచుకోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమం లో, నాయిని రాజుగోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల్ జనరల్ సెక్రటరీ, కొండి శ్రీనివాస్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు,ఎస్సి సెల్ అధ్యక్షులు నర్సిములు, ప్రవీణ్, చిక్కుడు మహేష్, అన్నం మహేష్, తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో ఉన్న వివిధ సమస్యలపై రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ని కలిసిన యల్. వెంకటేశ్వర్లు

- ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలు.
- సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశించిన చైర్మన్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 13, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ తెగల షెడ్యూల్ కులాల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని జిల్లాలో ఉన్న వివిధ సమస్యల పై జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఎల్ వెంకటేశ్వర్లు వారి దృష్టికి తీసుకెల్లుతు వినతిపత్రం అందించినారు. ఎన్నో ఏళ్లుగా ఐటిడిఎ పరిధిలో ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను గిరిజన ప్రాంతం నిరుద్యోగులతో భర్తీ చేయాలని కోరినారు ఏజెన్సీ ప్రాంతంలో ఖనిజ సంపాదన ఇసుక రీచులను గిరిజన సొసైటీల ద్వారా జీవనోపాధిగా కల్పించాలని అన్నారు. ఐ టి సి పి ఎస్ పి డి నవ భారత్ వెంచర్ లిమిటెడ్ లో గిరిజనుల కు జీవనోపాది కల్పిస్తూ వాటి అనుబంధ పరిశ్రమల%ఎ%లో సివిల్ మరియు నాన్ సివిల్ పనులలో వారికి అవకాశం ఇవ్వాలని తెలిపినారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల ద్వారా ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ ద్వారా పనిముట్లు ఇవ్వాలని కోరుతున్నారు.

జిల్లాలో ఉన్న మెడికల్ కాలేజీలో ఉన్న ఖాళీ పోస్టుల ను గిరిజన సొసైటీ ద్వారా గా ఎంపిక చేయాలని కోరినారు పాల్వంచ మండలం తోగ్గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న క్వారీల ను బినామీ పేర్లతో ఉన్న వాటిని రద్దు చేయాలని విన్నవించారు. పాల్వంచ లోని కేటీపీఎస్ మరియు మణుగూరు లో భద్రాద్రి ప్లాంట్ లో ఉన్న బూడిద ప్లాంట్ టెండర్లను గిరిజనులకు ఇవ్వాలని కోరినారు ఐటిసి పిఎస్పీడీ వారు ఈ ప్రాంతంలో ప్రజల వైద్యం కొరకు ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు.

జిల్లాలో ఉన్న ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీ సెక్రటరీ పోస్టులను త్వరగా భర్తి చేయాలని విన్నవించారు

జిల్లాలో ఉన్న అంగన్వాడి టీచర్లు మీని టీచర్లు ఆయా పోస్టులను నిరుద్యోగులచే భర్తీ చేయాలని విన్నవించారు. జిల్లాలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్లో ఉన్న ఉద్యోగులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పరిచే వారికి ప్రమోషన్లు అర్హత బట్టి ఇవ్వాలని కోరినారు

సింగరేణి కెటిపీఎస్ బీటీపీఎస్ లలో ఎస్సీ, ఎస్టి లెజనింగ్ ఆఫీసర్ల ను నియమించాలని వివరించారు ప్రభుత్వ నిర్వహించే టెండర్లలో పనులలో ఎస్సీలకు 15% ఎస్టిలకు 10% అవకాశం కల్పించాలని కోరినారు పైన తెలిపిన విషయాలన్నీ కూడా సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తూ పరిష్కారం అవుతుందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ భక్కీ వెంకటయ్య తెలిపినారు

## గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

- అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ .



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 13,తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ 3 పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారుల తో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ నెల 17, 18 తేదీలలో జరిగే పరీక్షలకు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 39 కేంద్రాలలో 13845 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపర్డెంట్లు 39 మంది, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 39, ఫ్లయింగ్ స్క్వాడ్ 6,అభ్యర్థులను గుర్తించుటకు గాను 139 మంది అధికారులు, రూట్ ఆఫీసర్లు 5, అబ్జర్వర్లు 40 మంది వీరు కాక స్టేట్ నుండి కూడా అబ్జర్వర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు.ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతీ కేంద్రంలో సి.సి.కెమరాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఎవరిని అనుమతించ కూడదని తెలిపారు. అన్ని కేంద్రాలను పోలీసు అధికారులు ముందస్తుగా స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. కేంద్రానికి ప్రహారీ గోడ లేనట్లయితే అదనంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటుతో పాటు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు.

అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించే ముందు వారిని క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని, మగ, ఆడ అభ్యర్థులను విడివిడిగా తనిఖీ చేయాలని అన్నారు. ప్రతీ కేంద్రంలో సి.సి.కెమెరాలు, ఫర్నిచర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ టీమ్ ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆయా కేంద్రాల్లో అవసరమైన ఇన్విజిలేటర్లను నియమించుకోవాలని తెలిపారు.

వివిధ ప్రాంతాల నుండి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు సమయానుకూలంగా పరీక్షకు ముందు, పరీక్ష అనంతరం ఆర్టీసీ బస్సులను నడిపించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ సెంటర్ లో ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఏ.ఎన్.ఎం. లను నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. అభ్యర్థులు టిజిపిఎస్సి పోర్టల్ నుండి హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ను ఆదేశించారు.

అలాగే కేంద్రాల్లో ఎలాంటి పోస్టర్లు, హోర్డింగ్స్, ప్రచార సామాగ్రి లను తొలగించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల నిర్వహణ సమయంలో మూసివేయించాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్ష హాలులోకి ఎవరిని కూడా సెల్ ఫోన్ అనుమతించబోమని, కేవలం చీఫ్ సూపరింటెండెంట్ లకు మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. బయటి వ్యక్తులు, మీడియా ప్రతినిధులను పరీక్ష కేంద్రల్లోకి అనుమతించకూడదని తెలిపారు.

అభ్యర్థులు పరీక్ష సమయానికి అర గంట ముందే హాజరు కావాలని, సెల్ ఫోన్, క్యాలికులేటర్, ఎలక్ట్రానిక్ గూడ్స్, గాడ్జెస్ లను, ఎలాంటివి పరీక్ష హాలులోకి అనుమతించబోమని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలను సాఫీగా ఎలాంటి మాల్ ప్రాక్టీసు కు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు.

సమీక్ష సమావేశం అనంతరం పరీక్షల నిర్వహణకు విధులు నిర్వర్తించే అధికారులకు, అబ్జర్వర్లకు పరీక్షా సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ కోఆర్డినేటర్ హరికృష్ణ, జిల్లా అధికారులు, చీఫ్ సూపర్డెంట్ లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, అబ్జర్వర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 13,బూర్గంపాడు మండలం ఇరవెండి లో తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, నీలిమ దంపతుల సౌజన్యంతో బుధవారం 12 సైకిళ్ళు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమశ్రీ కి ఈ సైకిల్లను అందజేశారు. పాఠశాలలకు వచ్చే బాలికలకు ఇబ్బందులు లేకుండా సైకిల్లు అందించినట్లు ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, విజయ రేణుక, జగన్మోహన్, వనమా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం సిపిఐ డివిజన్ కార్యదర్శిగా కల్లూరి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 13, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాచలం డివిజన్ కార్యదర్శిగా కల్లూరు వెంకటేశ్వర రావు నియమితులయ్యారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ స్థాయి సమావేశం లో ఈ ఎన్నిక చోటు చేసుకుంది. గతంలో రెండు సార్లు డివిజన్ కార్యదర్శిగా ఎన్నికైన కల్లూరి పార్టీ కెనలేని సేవలు చేశారు. ప్రస్తుతం ఆయన రాష్ట్ర సమితి సభ్యులుగా, గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులుగా కొనసాగుతున్నారు. మరోసారి డివిజన్ పార్టీ బాధ్యతలను పార్టీ ఆయనకు అప్పగించింది. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సిపిఐ ని గ్రామ గ్రామాన విస్తరింప చేసేందుకు కృషి చేస్తానని, డివిజన్ వ్యాప్తంగా సిపిఐ వందేళ్ళ జయంతి వేడుకలు నిర్వహించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ భాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## సమ్మెకు సిద్ధంకండి.

- సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి.
- 7వ రోజు ఆకలికేక దీక్షలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 13,గిరిజన కార్మికుల ఏడు రోజులుగా ఆకలి కేక పేరిట ఐటీడీఏ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం గానే జిల్లాలోని ఎమ్మెల్యేలు గానీ ఏమాత్రం స్పందించడం లేదని కాబట్టి కార్మికులందరూ నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని మీ జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మచారి పిలుపునిచ్చారు. ఏడవ రోజు దీక్షలో పాల్గొని మాట్లాడారు. ఆకలి బాధలు తీర్చండి లేదంటే సమ్మెస్తామని పియంహెచ్ హాస్టల్ వర్కర్స్ నోటీస్ ఇచ్చి దీక్షలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించక పోవడం బాధ్యతారాహిత్యంగా పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న నలుగురు గిరిజన ఎమ్మెల్యేలకు గాను ముగ్గురు గిరిజన ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేశామని వారు సైతం సమస్యపై అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నారని సిఐటి యు విమర్శించింది. పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించింది. అందుకే సమ్మెకు సిద్ధం చేస్తుంది. అన్ని మండలాల్లో ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీ లను కలిసి మద్దతు కూడగట్టాలని నిర్ణయించింది. పోరాటంలో విద్యార్థి, యువజన సంఘాలతో పాటు ఆదివాసీ సంఘాలను సైతం మద్దతుగా నిలబెట్టేందుకు సన్నాహాలు చేయాలని సిఐటియు కార్మికులకు విజ్ఞప్తి చేసింది 17 నెలల పెండిగ్ జీతాల కోసం చేపట్టిన ఆకలికేక దీక్షలు ఐటిడిఎ ఎదుట 7వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ డ్కెలీవేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)దీక్షలకు ను ప్రారంభించి బ్రహ్మాచారి మాట్లారు. 22నెలలుగాను ఐటిడిఎ పిఒ 6నెలల జీతం ఇచ్చారని ఇంకా 16నెలల జీతాలు రావలసివుంది. గిరిజన కార్మికులు వేతనాలు లేకుండా పస్తులు ఉంటున్నారని మంత్రులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొండి వైఖరి విడనాడాలని, వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జూల్కె రెండవ తేదీన ప్రజా భవన్లో ధర్నా చేయడంవల్ల చెక్కులను ఆర్థిక శాఖకు పంపించారని రాష్ట్రవ్యాప్తంగా టీం హెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు రావలసిన 12 కోట్ల రూపాయలు, మనజిల్లాకు2.33కోట్లు చెక్కులను జూల్కె రెండవ తేదీ నుంచి ఆర్థిక శాఖ పరిధిలో పెండిరగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులకు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు హాస్టల్ వర్కర్ల బాధలు ఎంత మాత్రం పట్టడం లేదని పేర్కొన్నారు. ఎన్నిసార్లు మొర పెట్టుకున్న ప్రభుత్వం స్పందించడం లేదని అందుకని వేతనాలు చెల్లించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతినెలా ఒకటో తారీఖున లక్షల రూపాయల జీతాలు తీసుకుంటున్నారని, అటువంటిది గిరిజన కార్మికులకు ఇచ్చే పదివేల జీతం కూడా సక్రమంగా ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ఫైనాన్స్ డిపార్టుమెంట్ లో పెండిర లో పెట్టిన చెక్కులను క్లియరెన్స్ చేసి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిఒ 60 ప్రకారం 15600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మె చేస్తామని తెలిపారు. ఐటిడిఏ కార్యాలయంలో ఇచ్చిన సమ్మె నోటీసులను 15 16 తేదీల్లో జిల్లాలో ఉన్న 22 పోస్టు మెట్రిక్ హాస్టల్ వార్డులకు వారితో పాటు భద్రాచలం పాల్వంచ ఇల్లందు ఏ టి డబ్ల్యూ కార్యాలయాల్లో అందజేయాలని నిర్ణయించారు అనంతరం సమ్మెకు వెళ్లాలని సమ్మె జరిగితే విద్యార్థులకు ఎదురయ్యే ఇబ్బందులకు ఉమ్మడి జిల్లాలో ని ముగ్గురు మంత్రులు జిల్లాలోని గిరిజన ఎమ్మెల్యేలు ఐటీడీఏ అధికారులు బాధ్యత వహించాలని సిఐటియు పెర్కొన్నది. సిఐటియు నాయకులు నాగరాజు తో పాటు దీక్షల్లో హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు , జయ, తిరుపతమ్మ,, రాజ్యలక్ష్మి, ,శ్రీను,సుభద్ర, కూమారి, వీరి , భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విజయ విఘ్నేశ్వర దేవాలయంలో అన్నదాన కార్యక్రమం.

పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 13,కొత్తగూడెం పట్టణ పరిధిలోని విజయ విఘ్నేశ్వర దేవాలయం లో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర భక్త బృందం , వ్యాపార ప్రముఖులు కొదుమూరి శ్రీనివాసరావు , శ్రీనివాసరావు, రాము,కేతేపల్లి కిషోర్, దార శ్రీను, బొడ్ల.మహేష్,నాగా జయరాం, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల.వెంకట్ యాదవ్, సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి.మచ్చగిరి గుట్ట లో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవ వేడుకలు.

- ఎమ్మెల్యేని సన్మానించిన నూతన ధర్మకర్త రేఖల ప్రభాకర్.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 13.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో.

శ్రీ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో .

నూతన మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి మరియు పాలక మండలి సమక్షంలో.

కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించినారు. స్వామివారి కి పట్టు వస్త్రాలు. తలంబ్రాలు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి. ధర్మకర్తలు ఈతపు రాములు. గజ్జల అమరేందర్. రేఖల ప్రభాకర్. కందుల శ్రీను. జగన్. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య గరిసే రవి కాసుల వెంకటేశం తుమ్మల శ్రీను పల్స%శీ% సతీష్ వంగాల అశోక్ యుగంధర్ రెడ్డి జనార్దన్ రెడ్డి రామ్ రెడ్డి కొత్త వెంకటేశం మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాచలం గోదావరి నది సమీపంలో గుర్తు తెలియని మగ శవం లభ్యం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 13,** గోదావరి నది సమీపంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి చనిపోయి ఉండి అతని వయస్సు సుమారుగా 50 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్యలో కలిగి ఉండి చామనచ్చాయా శరీర రంగు కలిగి నలుపు తెలుపు రంగు జుట్టు కలిగి ఉండి యెల్లో రంగు నిలువు గీతలు చొక్కాని ధరించి మరియు గడల లుంగీ తో ఉన్నాడు ఇతను వెంట ఒక లగేజీ బ్యాగ్ కూడా ఉంది, పైన పేర్కొన్న వ్యక్తి యొక్క తాలూకా కుటుంబ సభ్యులు కానీ, బంధువులు అతనికి కావాల్సిన స్నేహితులు కానీ గుర్తు పట్టిన యెడల భద్రాచలం పోలీస్ స్టేషన్ యొక్క క్రింది నెంబర్ ని సంప్రదించగలరు మనవి ఫోన్ నెం: 8712682106.

## వెంకటాపురం. మత్స్యగిరీ గుట్ట లో వైభవంగా కళ్యాణ మహోత్సవం.

- నూతన ధర్మకర్త ఈతపు రాములు కురుమను శాలువాతో సన్మానించిన సుంకి శాల గ్రామస్తులు. మరియు వెలిమినేటి సత్యనారాయణ.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 13.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో.

శ్రీ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో .

నూతన మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి మరియు పాలక మండలి సమక్షంలో.

కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించినారు. స్వామివారి కి పట్టు వస్త్రాలు. తలంబ్రాలు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి. ధర్మకర్తలు ఈతపు రాములు. గజ్జల అమరేందర్. రేఖల ప్రభాకర్. కందుల శ్రీను. జగన్. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య గరిసే రవి కాసుల వెంకటేశం తుమ్మల శ్రీను పల్స%శీ% సతీష్ వంగాల అశోక్ యుగంధర్ రెడ్డి జనార్దన్ రెడ్డి రామ్ రెడ్డి కొత్త వెంకటేశం మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎంఈఓ రమాదేవి....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 13,** భద్రాచలం పట్టణంలోని సీతారాం నగర్ కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాలను బుధవారం మండల విద్యాధికారి టి రమ సందర్శించారు. పాఠశాల లోని విద్యార్థుల హాజరు తో పాటు ఉపాధ్యాయులు పాఠాలు చెప్పే తీరుని పరిశీలించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఎన్ ఏ ఎస్ పరిశీలకు విద్యార్థులు ప్రిపరేషన్ అవుతున్న విధానాన్ని పరిశీలించి పలు సూచనలను చేశారు అనంతరం జిల్లా కలెక్టర్ అందిస్తున్న చేతిరాత నోటు బుక్కులను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు సబ్జెక్టుల వైసీగా విద్యాబోధన సకాలంలో పూర్తి చేయాలని కోరారు అదేవిధంగా పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని ప్రధానంగా మరుగుదొడ్లు ప్రతిరోజు శుభ్రపరిచే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి రామకృష్ణ తోపాటు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## కులగణన సర్వేకు అందరు సహకరించండి.

- సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 13,**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. సుజాతనగర్ లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో భాగంగా తమ ఇంటి వద్ద కుటుంబ వివరాలు నమోదు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి సర్వే చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే పట్ల సామాజిక మధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలేవరు నమ్మొద్దని అన్నారు. విద్యావంతులు కూడ కొంత మంది సర్వేకు వ్యతిరేకంగా సామాజిక మధ్యమాల్లో మాట్లాడడం విచారకరమన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమన్యాయం చేయడానికే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వే చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

## భద్రాద్రి సీతారాముల వారిని దర్శించుకున్న భద్రాచలం "ఎమ్మెల్యే దంపతులు".



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 13,**భద్రాద్రి శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి వారిని గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు పుణ్యదంపతులు.

ఈ సందర్భంగా ఆలయ ఈఓ రమాదేవి ఎమ్మెల్యే దంపతులకు మరియు కుటుంబ సభ్యులకు వేదపండితుల నడుమ స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ పూజా కార్యక్రమంలో ఆలయ సంబధిత అధికారులు ప్రజా ప్రతినిధులు-పోలీస్ అధికారులు, మీడియా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...




**తల్లాడ నవంబర్ 13, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ....** తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన బెల్లంకొండ ఆంజనేయులు – రాణి దంపతుల కుమారుడు బెల్లంకొండ మహేష్ కుమార్ వివాహం చందనసిరితో బుధవారం వైరాలోని కమ్మవారి కళ్యాణమండపం నందు ఎంతో వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో ఉన్నతమైన స్థితిలో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు..

ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్,ఆ పార్టీ యువజన నాయకులు దగ్గుల రాజశేఖర్ రెడ్డి, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,ఆ పార్టీ యువజన నాయకులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు...

## డాక్టర్ ఎరగాని నాగన్న ని సన్మానించిన ఐఎన్టియుసి బృందం



**మాడుగులపల్లి సికె న్యూస్ నవంబర్ 13:**ఇటీవల కాలంలో (అక్టోబర్18వ)తారీకు హైదరాబాదు లోని రవీంద్ర భారతిలో డాక్టరేట్ పట్టా పొందినటువంటి ఐఎన్టియుసి నాయకులు నాగన్న డాక్టరేట్ పొందిన తర్వాత మొదటిసారిగా మిర్యాలగూడకు ఎన్ఎస్ఎల్బిసి ఆఫీస్ కి విచ్చేసిన సందర్బంగ విశాఖ ఇండస్ట్రీస్ యూనియన్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నని మిర్యాలగూడ ఐఎన్టియుసి కార్మిక వర్గ నాయకులు శాలువా కప్పి బొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఐఎన్టియుసి స్టేట్ కౌన్సిల్ మెంబర్ నూకపంగ నాగయ్య ఎన్ఎస్ఎల్ బిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పరిక వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షుడు చాంద్ పాషా మిర్యాలగూడ యూత్ అధ్యక్షుడు విక్రం,మాడుగులపల్లి మండల అధ్యక్షుడు షేక్ అప్జల్,విశాఖ కాంట్రాక్టు యూనియన్ వర్కర్స్ రమేష్,రాములు,ఖలీల్ బుచ్చిబాబు,సతీష్,విజయ్,రంజాన్ తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 13,**
తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు కమిషన్ సభ్యులు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.

బుధవారం స్వామివారి దర్శనానికి వచ్చిన చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు దేవస్థానం ఈవో రమాదేవి మరియు అర్చక స్వాములు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. బలపీఠం వద్ద పూజలు జరిపి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి పట్టు వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో రాంబాబు, ఏ ఈ ఓ శ్రవణ్ కుమార్, ఏసీఎంఓ రమణయ్య, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏటీడీవో చంద్రమోహన్, తాసిల్దార్ శ్రీనివాస్, దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా, ఆర్ ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల దాడిలో మృతి చెందిన సైనికుడు కొంగ సాయి చందర్రావు కు సిపిఎం ఘన నివాళి.

- చిరస్మరణీయుడు సాయి చందర్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 13,**
అస్సాం సరిహద్దుల్లో పహారా కాస్తున్న సైనికుడు కొంగ సాయి చందర్రావు సేవలకు సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఘన నివాళి అర్పించింది. బుధవారం జరిగిన సాయి చందర్రావు సంస్మరణ సభ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన కొంగ సాయి చందర్రావు సేవలు చిరస్మరణీయమని అన్నారు. కొంగ సాయి చందర్రావు తాతగారు అమరజీవి కొంగ సూర్యారావు మార్క్సిస్టు పార్టీ నేతగా ప్రజలందరికీ సుపరిచితుడని, నిత్యం ప్రజలకు సేవ చేయాలనే తపన కలిగిన ఆ కుటుంబం నుండి సాయి చందర్రావు కూడా సైనికుని గా దేశానికి సేవ చేయాలనే దృక్పథం తో భారత సైనికుని గా చేరి 12 సంవత్సరాలు గా వివిధ ప్రాంతాల్లో సైనిక సేవలు అందించి ఇటీవల అస్సాం సరిహద్దుల్లో ఏనుగుల గుంపు దాడిలో గాయపడి వీరమరణం పొందాలని అన్నారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి యు జ్యోతి, జీవన జ్యోతి, నకిరికంటి నాగరాజు,శాఖా కార్యదర్శులు డి రామకృష్ణ, జి నాగలక్ష్మి, జి రాధా,తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై దాడి చేసింది బీఆర్ఎస్ గుండాలే



- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం.
- సోషల్ మీడియాలో మాజీ ఎమ్మెల్యే రేగా చెల్లని రూపాయి మాటలు.
- ఎమ్మెల్యే పాయం మీద చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ కౌంటర్.
- ప్రజలు బుద్ధి చెప్పినా.. మీ బుద్ధి మారలేదు.

**పీకే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 13,**వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడి వెనుక బీ ఆర్ ఎస్ అరాచక శక్తుల కుట్రేనని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. బుధవారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సోషల్ మీడియా సాక్షిగా చేసిన వ్యాఖ్యలు వారి దిగజారిన రాజకీయాలకు అద్దం పడుతుంది అని రామనాథం అన్నారు. రాజకీయాలలో హుందాగా మాట్లాడాలని.. ఆ హుందా తనం మీలో లోపించిందని, చిల్లర మాటలు మా విధానం కాదని, చెల్లని రూపాయి మాటలు మాట్లాడి, ప్రజల్లో ఇంకా చులకన కావోద్దని హితవు పలికారు. నాడు ఎన్నికల సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా రేగా కాంతారావు ఈ జిల్లాలో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ పార్టీ గెలవనివ్వనని ప్రగల్భాలు పలికి.. మీ సీటు నే 35 వేల మెజారిటీ తో చిత్తు చిత్తుగా ఓడిపోయింది మర్చిపోవొద్దు అన్నారు. పది రోజుల్లో మంత్రిని అయ్యి వస్తా అన్నావు.. పత్తా లేకుండా పోయావు.. పదివేల మెజారిటీతో గెలవబోతున్నాము.. కార్యకర్తలు సంబరాలకు సిద్ధం కండి అని అన్నావు, అదీ అడ్రస్ లేకుండా పోయింది. ఇప్పుడు భద్రాచలంలో ఉప ఎన్నికకు సిద్ధం అవుతున్నారు, అధికారం కోసం అర్రులు చాచటం మీకే చెల్లిందన్నరు. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని.. గౌరవప్రద రాజకీయాలు చేయాలని సూచించారు. వికారాబాద్ లో బీ ఆర్ ఎస్ ప్రేరేపించిన, వారి అనుచరుల ముసుగులో ఉన్న గూండాలను తక్షణమే అరెస్టు చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశం లో మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, బండారు సాంబశివరావు, స్వాతంత్ర రెడ్డి, పాయం అప్పారావు, పాడి హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక లోడ్ తో అతి వేగంగా వెళుతున్న ఇసుక లారీలను నిలిపివేయాలి.లోడ్

- ఆర్డీవో కి వినతి పత్రం అందజేసిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 13,**చర్ల భద్రాచలం ప్రధాన రోడ్డు మార్గంలో రూల్స్ అతిక్రమిస్తున్న ఇసుక లారీలు అధిక బరువుకి రోడ్లు అంతా ధ్వంసమైన పరిస్థితి దూర ప్రాంతం నుంచి నిత్యం భద్రాచలం నుంచి పర్ణశాల కు భక్తులు ప్రయాణం తో రద్దీగా ఉండే రహదారి ఇసుక లారిల తో ప్రతి నిత్యం ప్రయాణం ప్రాణ సంకటంగా మారుతుంది. ఇప్పటికే ఇసుక లారిల ప్రమాదల వల్ల కొంత మంది అంగవైకల్యం చెంది మృత్యు ఒడిలోకి వెళ్లి ఆ కుటుంబాలు రోడ్డున పడ్డ పరిస్థితి ఇన్ని ప్రమాదాలు జరుగుతున్న ఇసుక లారీల పర్య వేక్షణకు కాన రాని రవాణా శాఖ పట్టించుకోని అధికారులు ఇసుక లారీల వల్ల నిత్యం జరుగుతున్న ప్రమాదాల తో భయభ్రాంతులకు గురవుతున్న ఏజెన్సీ ప్రజలు ఇసుక లారీల ప్రమాదాలతో విద్యార్థులను స్కూల్స్ కాలేజ్ లకు పంపించాలి అన్న ఏ ప్రమాదం పొంచి ఉంటుందో అని భయపడుతున్న తల్లిదండ్రులు దీనిపై అధికారులు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు ను కాపాడాలి అని మాల మహానాడు డిమాండ్.

అధికారులు స్పందించక పోతే మాల మహానాడు ఆద్వర్యంలో రోడ్ల పై బైఠాయించి ఇసుక లారీలను స్తంభింప చేస్తాం.

ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ అధ్యక్షులు దేగల వంశీ భద్రాచలం పట్టణ అధ్యక్షులు దేగల శివ,మాల మహానాడు సీనియర్ నాయకులు రాజారత్నం దేగల పద్మారావు, సందీప్,తదితరులు పాల్గొన్నారు..

## ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 13,**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెంలో ఉద్యోగాల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ మరియు కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జి. భానుమతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేనో- కమ్ టైపిస్టు-1, టైపిస్ట్ కమ్ అసిస్టెంట్-1, రికార్డు అసిస్టెంటు-1 పోస్టులకు అర్హులైన వారు ఈనెల 22 వ తేదీ లోగా రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా కోర్టు కాంప్లెక్సు చిరునామాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పూర్తి వివరాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇ-కోర్టు వెబ్ సైట్ %ద్ధ్రిజూ:// ఖశీఱ్తురస్త్రబఎవఎ. ఎఎశీబటీం.స్రశీఙ.ఱఅ% . సంప్రదించాలని పేర్కొన్నారు.

## ధాన్యం త్వరగా కొనాలి

ప్రభుత్వం ఇచ్చిన హామీ రైతులకు బోనస్ 500 ఇవ్వాలిబీరాములు గౌడ్



**మాడుగులపల్లి సీకే న్యూస్ నవంబర్ 13:**మాడుగులపల్లి మండల కేంద్రంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మారుతి వెంకట్ రెడ్డి తో కలిసి బుధవారం విలేకర్ల సమావేశం అనంతరం పిఏసిఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాముల్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొనుగోలు చేసిన విధంగా ఈ ప్రభుత్వం కూడా రైతులకు గిట్టుబాటు ధర అందిచ్చి రైతులకు నష్టం జరగకుండా త్వరగా వడ్లు కొనుగోలు చేసి రైతులకు తక్షణమే ప్రభుత్వం నుంచి అందవలసిన బోనస్ ఎటువంటి షరతులు లేకుండా రైతులకు అందించాలని ఆయన అన్నారు.మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మారుతి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం 2850 రైతులకు ఒక కింటాకు గిట్టుబాటు ధర అందించింది కానీ 2300 కూడా మిల్లర్లతో కొనిపించే ప్రయత్నం చేయలేక పోతుందనీ,ఈ అసమర్థత ప్రభుత్వంపై రైతన్నలకు విసుగు పుట్టేలా చేస్తున్నారని ఇప్పటికైనా రైతన్న గోస పట్టించుకోని గిట్టుబాటు ధర అందేలా చూడాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు వద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 13.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో అనారోగ్యం చేత నీల్ల నాగేష్ మరియు నిల్ల దయాకర్ ముదిరాజ్ మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్నికి బొడిగే నరసింహ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వారి సొంత నిధులను నిల్ల దయాకర్ కుటుంబానికి 5000 రూపాయలు. నీల్ల నాగేష్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసినారు. మరియు అదే గ్రామానికి చెందిన బొడిగె ఆనంద్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ వాసి జెట్ట రవీందర్ గారికి డాక్టరేట్




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**గ్రామీణ పేద కుటుంబం లో పుట్టి విద్యా,వినయాలు ప్రభుత్వ పాఠశాలలో నేర్చి రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ , ప్రొద్దుటూరు, కడప జిల్లా లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో రెండవ (2)ర్యాంకు సాధించి ఉస్మానియా వేదికనా మాస్టర్ ఆఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసి యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ వారు నిర్వహించే జాతీయ స్థాయి నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ ఉత్తీర్ణత సాధించి ఉస్మానియా యూనివర్సిటీ వ్యాయామ విద్య విభాగంలో %ూష్ట్రణ% అడ్మిషన్ పొంది సీనియర్ ప్రొఫెసర్ బీ సునీల్ కుమార్ గారి పర్యవేక్షణ లో "ఏ కంపారేటివ్ స్టడీ ఆన్ ఫిజికల్ ఫిట్నెస్ అమాంగ్ ది కబడ్డీ అండ్ ఖో ఖో బాయ్స్ బిట్వీన్ ది ఏజ్ గ్రూప్ 14-16 ఇయర్స్ ఇన్ తెలంగాణ స్టేట్" అను అంశం ను ఎంచుకొని,అధ్యయన పత్రాలు సమర్పించడం జరిగింది.దానిని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు విద్య లో అత్యున్నతమైన పట్టా అయిన డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(%ూష్ట్రణ%)ని ప్రకటించడం జరిగింది. ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెర్ల గ్రామంలో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్ )గా పనిచేస్తున్నారు.ఈ పరిశోధన పూర్తి చేయడం లో సహకరించిన ప్రొఫెసర్ %ాదీ% లక్ష్మీ కాంత్ రాథోడ్ మాజీ %ఎజ% పాలమూరు యూనివర్సిటీ , ప్రొఫెసర్ రాజేష్ కుమార్ డీన్ ఫాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ దీప్లా %×ఖ% సెక్రెటరీ,%వీఎ% ఇమ్రాన్ %+శీజ్% లెక్చరర్ %+జూజు% కుటుంబ సభ్యులు, మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు

## మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసిన కార్మికులు



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 13,**ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ అనుబంధం ప్రతినిధిబృందంతో కలిసి మున్సిపల్ కార్మికుల సమస్యలు వివరించారు.అనంతరం ట్రేడ్ యూనియన్స్ సెంటర్ ఆఫ్,ఇండియా టియు సిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, కమిషనర్ కి వివరిస్తూ, మున్సిపల్ కార్మికులకు పెండింగ్, పిఆర్సి , పీఎఫ్, మేడే కానుక పలు సమస్యలు పెండింగ్ ఉండడం వలన కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. పై సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు మున్సిపల్ కమిషనర్ కి వివరించారు.కమిషనర్ కార్మికుల సమస్యల మీద సానుకూలంగా స్పందించారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రాష్ట్ర నాయకులు సిహెచ్ కుమార్ ఇల్లందు బ్రాంచ్ నాయకులు ఉమా, ఎల్లాబాయ్, సిహెచ్ దుర్గ, బోయపోతుల వెంకన్న, దొరపల్లి వీరస్వామి, కూతాడిపద్మ, ఎం రాజు వరలక్ష్మి, నాగమణి, ఉప్పరి కృష్ణ, జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేపే సి యం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**

మండల కేంద్రానికి చెందిన పలువురికి సి యం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అవ్వడం జరిగింది..

లబ్ధిదారులు

1)%ఎ%. శ్రీనివాస్ %ూ/ూ% బీరయ్య.

2) %ఖ%. లక్ష్మమ్మ %ఔ/ూ% మల్లయ్య

3)%ూ%.సత్తమ్మ %ఔ/ూ% ఇంద్రారెడ్డి

4)%ఎ%. భిక్షపతి %ూ/ూ% రామస్వామి

5)%దీ%.జ్యోతి %ఔ/ూ% భాస్కర్ గార్లకు ఆలేరు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారి చేతుల మీదుగా రేపు మధ్యాహ్నం 2 గంటలకు యాదగిరిగుట్టలో వారి నివాసం దగ్గర ఉన్న వారి క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేయడం జరుగుతుంది...కావున లబ్ధిదారులు సకాలంలో హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు

మీ జన్నాయికోడె నగేష్

తాజా మాజీ సర్పంచ్ ఆత్మకూర్ (ఎం)

## బిల్లుపాడులో ఘనంగా అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం..



**తల్లాడ నవంబర్ 13 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

దాతల సహకారంతో మహా అన్నదానం..

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద బుధవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. గురు స్వామి ఇంజం నరసింహారావు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పలు అధిక సంఖ్యలో పాల్గొని ఇరుముడిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. 41రోజులపాటు నియమ నిబంధనలతో ఉండి చివరి రోజు స్వామివారికి ఇరుముడి కార్యక్రమం చేపట్టారు. అనంతరం దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, బంధువులు హాజరై తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ కార్యకర్తకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన కొంతం భాస్కర్ రెడ్డి

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)నవంబర్13:**చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త వల్లబోతు స్వామి గత కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కొంతం భాస్కర్ రెడ్డి వల్లబోతు స్వామికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఇట్టి ఆర్థిక సహాయాన్ని బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో వల్లబోతు స్వామి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల శ్రీహరి గారు మాట్లాడుతూ ధర్మోజి గూడెం గ్రామంలో ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉండి ఆదుకునే ఆపద్బాంధవుడు కొంతం భాస్కర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గం మాజీ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, ఊదరి లింగయ్య, ఐతరాజు లక్ష్మయ్య, ఎంగలి భీమ్ రెడ్డి, చెన్నోజు విజయ్ చారి, బత్తుల వినోద్, జంగం సందీప్ ఐతరాజు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## 2 నెలల తర్వాతే డీఎస్సీ...,

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విద్యా శాఖ మంత్రి లోకేష్‌ను.. పీడీఎఫ్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు కలిశారు. వీరిద్దరి మధ్య డీఎస్సీ నోటిఫికేషన్ గురించి చర్చ జరిగింది. అయితే.. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తరువాతే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని, మరో రెండు నెలల సమయం పట్టొచ్చని తనతో మంత్రి లోకేష్ చెప్పినట్లు.. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు వెల్లడించారు.ఇప్పటికే రాష్ట్రంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం లక్షలాది మంది అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. తొలిత 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల చేస్తామని షెడ్యూల్ చేశారు. నారా లోకేష్ విదేశీ పర్యటనలో ఉండటంతో వాయిదా పడింది. ఆ తరువాత నవంబర్ 6న నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. అప్పుడు కూడా నోటిఫికేషన్ వాయిదా పడింది. ఈ నేపథ్యంలో మంత్రి లోకేష్ త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ప్రకటించారుఅయితే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు మార్గదర్శకాలు విడుదల చేయకుండా, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడానికి లేదని.. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రకటించారు. దీంతో కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై కసరత్తు ప్రారంభించింది. ఎస్సీ వర్గీకరణ పూర్తయిన తరువాతే, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆ విషయాన్ని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుకి మంత్రి నారా లోకేష్ వివరించారు.డీఎస్సీ అభ్యర్థులకు మరో కీలక అప్‌డేట్ ఇచ్చారు మంత్రి ఎస్.సవిత. ఈనెల 16 నుంచి బీసీ స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యే బీసీ అభ్యర్థులకు స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్లలో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.గుంటూరులో డీఎస్సీ కోచింగ్ సెంటర్లను తాను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కోచింగ్ సెంటర్‌లో 200 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,200 మందికి కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం చొప్పున సీట్లు కేటాయించామన్నారు. ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 520 సీట్లు అదనంగా కేటాయించామన్నారు. రెండు నెలల పాటు ఇవ్వనున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ సమయంలో.. నెలకు రూ.1,500 చొప్పున స్టైఫండ్ అందజేయనున్నట్లు తెలిపారు. మెటీరియల్ కోసం అదనంగా మరో రూ.1,000 ఇవ్వనున్నామన్నారు.ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇవ్వనున్నామని మంత్రి సవిత వివరించారు. ఇందుకోసం ప్రత్యేక యాప్ రూపకల్పన చేశామన్నారు. ఈ యాప్‌లో సబ్జెక్టుల వారీగా నిపుణులైన వారితో క్లాసుల నిర్వహిస్తున్నామన్నారు. క్లాసులతోపాటు ఈ యాప్‌లో పాత క్వశ్చన్ పేపర్లు, మోడల్ పేపర్లు కూడా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.బీఈడీ అర్హతతో పాటు టెట్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికే ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోచింగ్ ఇవ్వనున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. ఆన్ లైన్ అభ్యర్థులకు తమకిష్టమైన సమయాల్లో యాప్‌ను ఓపెన్ చేసుకుని క్లాసులు వినే అవకాశం కల్పించారు. ఆన్ లైన్ కోచింగ్‌తో గృహిణులకు, ప్రైవేటు, ప్రభుత్వ రంగంలో పనిచేసే పార్ట్ టైమ్ ఉద్యోగులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఆఫ్ లైన్, ఆన్ లైన్ ఏదో ఒకే విధానంలో మాత్రమే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అవకాశం ఇవ్వనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

## సైనికుల్లో కానరాని ఉత్సాహం...

ఎన్నికలకు ముందు జనసైనికుల అంచనాలు వేరుగా ఉన్నాయి. తమ నాయకుడు శాసించే స్థాయిలో ఉంటారని భావించారు. అయితే నామినేటెడ్ పోస్టుల భర్తీ చూసిన తర్వాత జనసైనికుల్లో ఒకింత నిరుత్సాహం ఏర్పడింది. తాము ఎన్నికలకు ముందు ఊహించుకుంది వేరు.. ప్రస్తుతం జరుగుతున్నది వేరుగా ఉండటంతో ఒకింత నిరాశకు లోనవుతున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా జనసైనికుల్లో పెద్దగా ఉత్సాహం కనిపించడం లేదు. కనీసం పట్టుబట్టి పదవులు సాధించుకోవాల్సిన సమయంలోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ అవలంబిస్తున్న ధోరణి వారికి మింగుడుపడకుండా ఉంది. అయితే బయటకు కక్కలేక, మింగలేక అవస్థలుపడుతున్నారు. ఊహించుకున్నట్లుగా. కూటమి
ఏర్పాటుకు పవన్ కల్యాణ్ కావడంతో అధికారంలోకి వస్తే ఖచ్చితంగా పవన్ కల్యాణ? తో పాటు జనసేనకు కూడా ప్రాధాన్యత ఉంటుందని భావించారు. కేబినెట్ లోనూ మూడు మంత్రి పదవులు ఇవ్వడంతో కొంత తేలిపోయారు. ఇప్పుడు నామినేటెడ్ పోస్టుల రెండు జాబితాల్లోనూ తమకు అన్యాయం జరిగిందన్న ఫీలింగ్ లో గాజు గ్లాస్ పార్టీ కార్యకర్తలున్నారు. పార్టీ జెండాను పట్టుకున్న వారికి పదవులు ఇవ్వాల్సిన సమయంలో పవన్ కల్యాణ్ పట్టుబట్టకుండా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఏది ఇస్తే అది తీసుకునేందుకు సిద్ధపడటంతో ఒకింత ఇబ్బందిగా ఫీలవుతున్నారు. ఈపరిస్థితిని తాము ఊహించలేదంటున్నారు.. నిజానికి పవన్ కల్యాణ్ పట్టుబడితే మరికొన్ని నామినేటెడ్ పోస్టులు జనసేన నేతలకు దక్కి ఉండేవనభావన వ్యక్తమవుతుంది. జమిలి ఎన్నికలు వస్తున్నాయన్న నేపథ్యంతో పాటు 2027 ఎన్నికల్లో కలసి పోటీ చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్న చంద్రబాబు నుంచి వీలయినన్ని పదవులను సంపాదించి పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన సమయంలో పవన్ కల్యాణ్ ఇలా వ్యవహరించడమేంటన్న ప్రశ్నలు సహజంగానే కార్యకర్తల్లో వినిపిస్తున్నాయి. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన వారిని కాదని, వేరే వారికి పదవులు ఇవ్వడం, రాష్ట్ర కార్యాలయంలో టచ్ లో ఉన్నవారికే ఎక్కువ పదవులు కట్టబెట్టడం కూడా జనసైనికుల కోపానికి కారణంగా కనిపిస్తుంది. అయితే అది పెద్ద స్థాయిలో కనిపించకపోయినప్పటికీ పవన్ కల్యాణ్ ను నేరుగా ప్రశ్నించడానికి కూడా వారికి అవకాశం లేదు. ప్రశ్నించిన వారికి సరైన సమాధానం లేకపోగా పక్కన పెడుతుండటం కూడా వారి మౌనానికి కారణంగా తెలుస్తుంది. తమకు అవకాశం ఉన్నప్పుడు పదవులతో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించకుండా కేవలం అధికార పార్టీని కీర్తిస్తూ ఉండటం వల్ల పార్టీ ఎలా బలోపేతం అవుతుందన్న ప్రశ్న కింది స్థాయి క్యాడర్ నుంచి వినిపిస్తుంది. దీంతో జనసైనికులు ఇప్పటికిప్పుడు బయట పడకపోయినా.. పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్న తీరు మీద మాత్రం ఒకింత అసంతృప్తి .. అసహనం మాత్రం బయలుదేరిందనే చెప్పాలి.

# వైసీపీ సరే... ఇతర పార్టీల సంగతేంటీ....

ఆంధ్రప్రదేశ్‌లో సోషల్ మీడియా ట్రోలింగ్ మూకలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. వైసీపీ తరపున సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై చెలరేగిపోతున్న వారిపై కేసులు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో మిగిలిన పార్టీల ముసుగు మూకల మాటేమిటనే చర్చ కూడా జరుగుతోంది. దేశంలో ఎక్కడా లేనంత నీచ రాజకీయాలకు ఏపీ చాలా కాలం క్రితమే వేదికగా మారింది.ఆంధ్రప్రదేశ్ రాజకీయల్లో సోషల్ మీడియా బాధితురాలంటే మొదట ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు, జగన్ సోదరి షర్మిల పేరునే చెప్పుకోవాలి. ?ఫేస్‌బుక్ అప్పుడప్పుడే విస్తరిస్తున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని వీడి జగన్ సొంత కుంపటి పెట్టుకోవడం ఆ తర్వాత అరెస్టై జైలుకెళ్లిన తర్వాత అన్న కోసం పాదయాత్ర మొదలు పెట్టినపుడు రాజకీయ ప్రత్యర్థులకు ఆమె సాఫ్ట్ టార్గెట్ అయ్యింది. పుష్కర కాలం క్రితమే షర్మిల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో దుష్ప్రచారం జరిగేది. ఇదంతా అప్పట్లో రాజకీయ పార్టీలకు వినోదంగా ఉండేది.2014నాటికి దేశ రాజకీయాల్లో పొలిటికల్ కన్సల్టెంట్ల హవా మొదలైంది. జనం చేతుల్లోకి మొబైల్ ఫోన్లు, డేటా అందుబాటులోకి వస్తున్న దశలోనే సోషల్ మీడియాలో ముసుగు ముఖాలతో ఖాతాలు మొదలయ్యాయి. ఊరు,పేరు ఖాతాల నుంచి రాజకీయ ప్రత్యర్థులపై దుష్ప్రచారం, అబద్దాల దాడి చేయడం 2014కు ముందే మొదలైంది. క్రమంగా అన్ని రాజకీయ పార్టీలు ఇందులో భాగం అయ్యాయి. సాంప్రదాయక మీడియా కంటే వేగంగా అబద్దాల ప్రచారం జనంలోకి వెళ్లడం మొదలైంది.పత్రికలు, టీవీల కంటే సోషల్ మీడియాను వాడుకుని జనం మెదళ్లను ట్యూన్ చేయడానికి కన్సల్టెంట్లు ప్రాధాన్యత ఇచ్చాయి. ఏదో ఒక ఇష్యూను పెద్దది చేయడం, సమాజంలో అశాంత, అభద్రత, అనుమానాలు పెంచేలా విషబీజాలు నాటడం, జరగని విషయాలు జరిగిపోతున్నట్టు భ్రమ కల్పించడం, నేరాలు, అత్యాచారాలకు విస్తృత ప్రచారం కల్పించడం, అధికార పార్టీల అసమర్థతను విస్తృతంగా ప్రచారం చేయడం, నకిలీ ఖాతాలో అబద్దాలను సర్క్యులేట్ చేయడం సోషల్ మీడియా రాకతో సులువైపోయింది.సోషల్ మీడియా మార్కెటింగ్, అందులో లాభాలు, ప్రజలు ప్రభావితం అవుతున్న తీరును గణాంకాలతో వివరిస్తుండటంతో 2019నాటికి అన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియా బాట పట్టాయి. ఈ క్రమంలో ప్రత్యర్థుల్ని దెబ్బతీయడానికి రాజకీయ నాయకుల కుటుంబాల్లో మహిళల్ని టార్గెట్ చేసుకోవడం మొదలైంది. వ్యక్తిత్వ హననం, అక్రమ సంబంధాలను అంటగట్టడం, బురద చల్లడం ద్వారా రాజకీయ ప్రత్యర్థుల్ని మానసికంగా కుంగదీయొచ్చని ట్రోలింగ్ మూకలు భావించాయి.ఫలితంగా అన్ని ప్రధాన పార్టీల నాయకులు సోషల్ మీడియా బాధితులు అయ్యారు. వైసీపీలో జగన్ చెల్లెలు షర్మిల, భార్య భారతి ప్రధాన బాధితులైతే, టీడీపీలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, ఇతర మహిళా నాయకురాళ్లు ఈ విష ప్రచారాలకు బలయ్యారు.జనసేనలో పవన్ కళ్యాణ్ మాత్రమే ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నా ఆయన సోదరుడు చిరంజీవి కుటుంబ సభ్యులు, పవన్ కళ్యాణ్ కుమార్తెలు, నాగబాబు కుమార్తెను లక్ష్యంగా చేసుకుని రాజకీయ ప్రత్యర్థి ముఠాలు విష ప్రచారం చేశాయి. ఈ రాజకీయ వ్యవహారాల్లో వారి కుటుంబ



సభ్యులకు, ముఖ్యంగా మహిళలకు ఎలాంటి సంబంధం లేకపోయినా వారినే లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం సాగించాయితమ కుటుంబంలోని మహిళల్ని ప్రత్యర్థి పార్టీల అభిమానులు ట్రోల్ చేస్తుంటే వారి కుటుంబంలోని మహిళల్ని తమ వాళ్లు ట్రోల్ చేస్తున్నారనే భావనలో ఏపీ పొలిటికల్ పార్టీలు ఉండిపోయాయి. పొరుగున ఉన్న తెలంగాణలో సైతం ఇలాంటి రాజకీయాలు కనిపించవు. అక్కడ సోషల్ మీడియా ట్రోలింగ్‌లో కేవలం రాజకీయ ప్రత్యర్థుల్ని మాత్రమే చేసుకుని సాగేవి. ఒకరిద్దరు కీలక నాయకులపై వ్యక్తిగత విమర్శలు వచ్చినా వారి కుటుంబ సభ్యుల జోలికి ప్రత్యర్థులు వెళ్లిన సందర్భాలు తక్కువ. ఏపీలో మాత్రం వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు తమ రాజకీయాల కోసం మహిళల్ని కించపరచడాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహించాయి.సోషల్ మీడియాలో దుష్ప్రచారంలో మహిళలపై జరుగుతున్న దాడుల్ని ఖండించడానికి ఏ రాజకీయ పార్టీ గతంలో ప్రయత్నం చేయలేదు. రాజకీయ వ్యవహారాలతో సంబంధం లేని మహిళలపై జరుగుతున్న విమర్శల్ని ఖండించడం, అదుపు చేయడం పార్టీలకు సులువే అయినా అలాంటి ప్రకటన కూడా వాటి నుంచి రాలేదు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేన తరపున మొదట ఈ తరహా ప్రకటన వచ్చింది. మహిళలు, చిన్నపిల్లల జోలికి పోవద్దని పవన్ కళ్యాణ్ మొదట తమ పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సోషల్ మీడియాలో మహిళల జోలికి వెళ్లొద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారుసోషల్ మీడియా దుష్ప్రచారాలపై ఏపీ పోలీసులు చేపట్టిన చర్యలు ఎంత మేరకు సత్ఫలితాలనిస్తాయనేది అసలు ప్రశ్న. ఏపీలో వైసీపీ సోషల్ మీడియా బృందాలను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదవుతున్నాయి. అదే సమయంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ సతీమణి భారతిని కించపరిచేలా పోస్టుల్ని వైరల్ చేస్తున్నారు. జనసేన, టీడీపీ అభిమానులు, సోషల్ మీడియా శ్రేణులు ఈ తరహా పోస్టులు పెడుతున్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అధికారంలో ఉండటంతో తమ వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారని, తాము వచ్చినపుడు బదులు తీర్చుకుంటామని వైసీపీ చెబుతోంది. సమస్యకు మూల కారణం, దాని పరిష్కారం గురించి ఇప్పటికీ రాజకీయ పార్టీలలో చిత్తశుద్ధి కనిపించడం లేదు. వైసీపీ క్యాడర్‌ను నియంత్రించేందుకు పోలీస్ కేసులు ఉపకరిస్తాయేమో కానీ దుష్ప్రచారాలకు అడ్డుకట్ట వేయలేకపోవచ్చు. అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో తమ పార్టీ కార్యకర్తల్ని నియంత్రణలో ఉంచేలా చేయడమే దీనికి ప్రస్తుతం ఉన్న పరిష్కారంగా కనిపిస్తుంది. అదే సమయంలో పొలిటికల్ కన్సల్టెన్సీలు కూడా ఈ విష ప్రచార వ్యాపారంలో మహిళల్ని టార్గెట్ చేయకుండా చూడాల్సి ఉంది.తమ కుటుంబంలోని మహిళల్ని ప్రత్యర్థి పార్టీల అభిమానులు ట్రోల్ చేస్తుంటే వారి కుటుంబంలోని మహిళల్ని తమ వాళ్లు ట్రోల్ చేస్తున్నారనే భావనలో ఏపీ పొలిటికల్ పార్టీలు ఉండిపోయాయి. పొరుగున ఉన్న తెలంగాణలో సైతం ఇలాంటి రాజకీయాలు కనిపించవు. అక్కడ సోషల్ మీడియా ట్రోలింగ్‌లో కేవలం రాజకీయ ప్రత్యర్థుల్ని మాత్రమే చేసుకుని సాగేవి. ఒకరిద్దరు కీలక నాయకులపై వ్యక్తిగత విమర్శలు వచ్చినా వారి కుటుంబ సభ్యుల జోలికి ప్రత్యర్థులు వెళ్లిన సందర్భాలు తక్కువ. ఏపీలో మాత్రం వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు తమ రాజకీయాల కోసం మహిళల్ని కించపరచడాన్ని ప్రత్యక్షంగా,

పరోక్షంగా ప్రోత్సహించాయి.సోషల్ మీడియా దుష్ప్రచారాలపై ఏపీ పోలీసులు చేపట్టిన చర్యలు ఎంత మేరకు సత్ఫలితాలనిస్తాయనేది అసలు ప్రశ్న. ఏపీలో వైసీపీ సోషల్ మీడియా బృందాలను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదవుతున్నాయి. అదే సమయంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ సతీమణి భారతిని కించపరిచేలా పోస్టుల్ని వైరల్ చేస్తున్నారు. సోషల్ మీడియా కాంపెయినింగ్ విషయంలో పోలీసు దర్యాప్తు జరుగుతున్న తీరు కూడా సందేహాలకు తావిస్తోంది. ఈ ప్రచారాల పుట్టినిళ్లను కనిపెట్టాల్సిన బాధ్యత వారిపై ఉంది.జనసేన, టీడీపీ అభిమానులు, సోషల్ మీడియా శ్రేణులు ఈ తరహా పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అధికారంలో ఉండటంతో తమ వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారని, తాము వచ్చినపుడు బదులు తీర్చుకుంటామని వైసీపీ చెబుతోంది. సమస్యకు మూల కారణం, దాని పరిష్కారం గురించి ఇప్పటికీ రాజకీయ పార్టీలలో చిత్తశుద్ధి కనిపించడం లేదు. వైసీపీ క్యాడర్‌ను నియంత్రించేందుకు పోలీస్ కేసులు ఉపకరిస్తాయేమో కానీ దుష్ప్రచారాలకు అడ్డుకట్ట వేయలేకపోవచ్చు.అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో తమ పార్టీ కార్యకర్తల్ని నియంత్రణలో ఉంచేలా చేయడమే దీనికి ప్రస్తుతం ఉన్న పరిష్కారంగా కనిపిస్తుంది. అదే సమయంలో పొలిటికల్ కన్సల్టెన్సీలు కూడా ఈ విష ప్రచార వ్యాపారంలో మహిళల్ని టార్గెట్ చేయకుండా చూడాల్సి ఉంది.

# సచివాలయ సేవలు వర్సెస్ మీ సేవలు

ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రజలకు ఒరిగిన మేలేమిటో కానీ చిక్కులు మాత్రం తప్పడం లేదు. గడప వద్దకే సుపరిపాలన నినాదంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన వ్యవస్థల్లో పౌర సేవల్లో జవాబుదారీతనం తీసుకు రాకుండానే ఐదేళ్లు గడిపేశారు. ఇంటింటికి పెన్షన్ల పంపిణీ మినహా సచివాలయాలతో సాధించిన సాధికారత ఏమిటో నిర్దిష్టంగా చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది.ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు గడిచిపోయాయి. గ్రామ, వార్డు సచివాలయాలను పునర్వ్యవస్థీకరిస్తామని ప్రభుత్వం ప్రకటించినా అందులో కూడా తాత్సారం కొనసాగుతోంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ప్రతి నెల మొదటి తేదీల్లో ఇంటింటికి పెన్షన్ల పంపిణీ మినహా లక్షా 34వేల సచివాలయ సిబ్బంది ఏ పని లేకుండా పోయింది. గత ప్రభుత్వంలో దాదాపు 23రకాల డిబిటి పథకాలు, నాన్ డిబిటి పథకాలతో ఏటా క్యాలెండర్ ప్రకారం సచివాలయ సిబ్బందికి ఎంతో కొంత పని ఉండేది. ప్రస్తుతం పెన్షన్లు మినహా మిగిలిన పథకాలు నిలిచిపోవడంతో కొన్ని నెలలుగా కార్యాలయాలకు వచ్చి వెళ్లడం మినహా సచివాలయ సిబ్బందికి ఏ పని లేకుండానే గడిచి పోతోంది.వైసీపీ ప్రభుత్వం హడావుడిగా ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాల్లో ఒక్కో సచివాలయానికి సగటున ఎనిమిది సిబ్బందిని నియమించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15వేల పైచిలుకు సచివాలయాలు ఉన్నాయి. దశల వారీగా 500కుపైగా పౌరసేవల్ని సచివాలయాల్లో అందిస్తామని జగన్ ప్రభుత్వం పదేపదే చెప్పుకున్నా ఆచరణలో మాత్రం సాధ్యం కాలేదు.ప్రజలకు క్షేత్ర స్థాయిలో పౌరసేవల్ని అందించే రెవిన్యూ, వ్యవసాయం, సివిల్ సప్లైస్, ఎలక్ట్రికల్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ వంటి మాతృశాఖల ద్వారా ప్రభుత్వ సేవల్ని అందించేందుకు సచివాలయాలను ఏర్పాటు చేశారు. అయితే అయా శాఖల నుంచి అధికారాలను మాత్రం సచివాలయాలకు బదలాయించలేదు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలకు మధ్య మరో సమాంతర ప్రభుత్వ వ్యవస్థను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. సాంకేతికంగా చెప్పాలంటే సచివాలయ సిబ్బందికి ఎలాంటి అధికారాలు లేవు. కేవలం దరఖాస్తుల్ని ప్రాసెస్ చేయడానికి మాత్రమే వారు పరిమితం అయ్యారు. దానినే గ్రామ స్వరాజ్యంగా ప్రచారం చేసుకున్నారు.గ్రామ, వార్డు సచివాలయాల రాకతో అంతకు ముందు ఏర్పాటు చేసిన మీ సేవా కేంద్రాలు మరుగున పడిపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు పౌరసేవల కోసం ప్రభుత్వ కార్యలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఏపీ టెక్నాలజీ సర్వీసెస్, టీసీఎస్ భాగస్వామ్యంలో మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. చంద్రబాబు మొదటి సారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన సమయంలోనే దశల వారీగా మీ సేవా కేంద్రాల్లో టెక్నాలజీ ఆధారిత పౌర సేవలు అందుబాటులోకి వచ్చాయి.2019లో గ్రామ సచివాలయాలు ఏర్పాటయ్యాక మీసేవా కేంద్రాల అవసరం తగ్గిపోయింది. దీంతో మీ సేవా కేంద్రాలు హైకోర్టును ఆశ్రయించడంతో వారిని కొనసాగించాలని ఆదేశించడంతో కొన్ని చోట్ల అవి కొనసాగుతున్నాయి.సచివాలయాల్లో పౌర సేవలు, ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చిన ప్రభుత్వం ప్రకటించింది. వాలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసినా ఇళ్ల వద్దకే ధృవీకరణ అందిస్తారని చెప్పుకున్నారు. మీ సేవా కేంద్రాల్లో ఇదే రకమైన సేవలు అందేవి. గతంలో 2014-19 వరకు దాదాపు 350రకాల సేవల్ని మీ సేవా కేంద్రాల్లో అందించేవారు.రెవిన్యూ ధృవీకరణ పత్రాలు, క్యాస్ట్, ఇన్‌కమ్, సమీకృత ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటే స్థానిక ఎమ్మార్వో కార్యాలయాలలో అమోదించిన తర్వాత వాటిని తిరిగి మీసేవా కేంద్రాల్లో ముద్రించి ఇచ్చేవారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్, ఆస్తులకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీలు, ఆస్తులు, వ్యవసాయ భూముల కొనుగోళ్లలో మ్యుటేషన్ పత్రాలను కూడా మీ సేవా కేంద్రాల్లోనే చేసేవారు. ప్రస్తుతం ఈ తరహా సేవలన్ని రద్దు చేశారు. ఆస్తి కొనుగోళ్లలో ఈసీలు కావాలంటే సంబంధిత ఆస్తి నమోదైన రిజిస్ట్రార్ కార్యాలయంలోనే దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. గతంలో రాష్ట్రంలో ఎక్కడి ఆస్తులకు ఎక్కడైనా ఈసీలు పొందే వెసులుబాటు ఉండేది. సచివాలయాల రాకతో అవన్నీ మాయం అయ్యాయి.మీసేవల్లో రద్దైన సేవలను గ్రామ, వార్డు సచివాలయాల్లో అందిస్తున్నారా అంటే అది కూడా లేదు. సచివాలయ సిబ్బంది తాము ప్రభుత్వ ఉద్యోగులు కావడంతో ప్రజల నుంచి అర్జీలను తీసుకుని వాటిని ఆన్‌లైన్ నమోదు చేయడం నమోషీగా భావిస్తున్నారు. దీంతో ప్రజలు తిరిగి మీ సేవా కార్యాలయాలను ఆశ్రయిస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు చేయాల్సిన ఉద్యోగాలు, విధులపై జాబ్ ఛార్ట్‌ను ఖరారు చేయకపోవడమే ఈ రకమైన సమస్యకు కారణం అవుతోంది. మహిళా పోలీసు వంటి ఉద్యోగాల్లో ఉన్నవారు విధులు, వారు ఏ పని చేస్తున్నారనే దానిపై కూడా ఇప్పటికీ క్లారిటీ లేదు. పేరుకు పోలీస్ అయినా వారిని యూనిఫాం సిబ్బంది సేవల పరిధిలో చేర్చే విషయంలో న్యాయపరమైన చిక్కులు ఇంకా తొలగలేదు.పౌరసేవల్ని అందించే విషయంలో సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం వచ్చేసినట్టేనని గతంలో విస్తృత ప్రచారం చేసుకున్నారు. లైన్ డిపార్ట్‌మెంట్లతో సచివాలయ సిబ్బందికి ఎలాంటి సంబంధం లేకపోవడంతో ప్రజలు దరఖాస్తు చేయడం మొదలుకుని వాటిని పరిష్కరించుకోవడం
వరకు అయా శాఖలనే ఆశ్రయించాల్సి వస్తోంది.ఇక సచివాలయాల్లో జారీ చేసే ధృవీకరణ పత్రాల విషయంలో మరో సాంకేతిక సమస్య ఎదురవుతోంది. మీ సేవా కేంద్రాల్లో నిర్ణీత రుసుము చెల్లిస్తే ఎన్ని కాపీలైనా ప్రింట్ చేసే అవకాశం ఉంటుంది. సచివాలయాల్లో ప్రస్తుతం డిజిటల్ కాపీలను మాత్రమే జారీ చేస్తున్నారు. క్యాస్ట్, ఇన్‌కమ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ వంటి వాటికి ఒక్క కాపీ మాత్రమే మంజూరు చేస్తున్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు ఆస్తి పంపకాల్లో కీలకం. ఒకటి కంటే ఎక్కువ పత్రాలను మంజూరు చేయకుండా పిడిఎఫ్ కాపీలను మాత్రమే సచివాలయాల్లో జారీ చేస్తున్నారు.సచివాలయాల్లో జారీ చేసే డిజిటల్ కాపీలను మీ సేవా కేంద్రాల్లో ప్రింట్ చేసుకోవాలని ఉద్యోగులు ఉచిత సలహాలు ఇస్తున్నారు. పిడిఎఫ్ కాపీలకు ఎవరైనా నకిలీ పత్రాలను సృష్టిస్తే తాము చిక్కుల్లో పడతామని, సచివాలయాలు జారీ చేసే పత్రాలను ముద్రించడానికి మీ సేవా కేంద్రాలు నిరాకరిస్తున్నాయి. సచివాలయాలు, మీ సేవా కేంద్రాల మధ్య నెలకొన్న గందరగోళంతో జనానికి మాత్రం చుక్కలు కనిపిస్తున్నాయి.

# ఈ సారి కేడర్ కు ప్రాధాన్యం

వైసీపీ అధినేత జగన్ మొన్నటి ఎన్నికలతో చాలా వరకూ డీలా పడిపోయారు. ఆయన ఊహించని అపజయాన్ని చవి చూశారు. ఆయన అంచనాలకు అందని ఓటమి ఇది. ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు కారణమని ఆయన చెబుతున్నప్పటికీ ప్రజల్లో కూడా కొంత వ్యతిరేకత వస్తుందని ఆయనకు అర్థమయింది. క్యాడర్ కూడా తమకు సరిగా సహకరించలేదని పూర్తిగా అర్థమయింది. సొంత జిల్లా కడపతో పాటు రాయలసీమలోని అన్ని జిల్లాల్లో కూటమి దాదాపు ఎక్కువ స్థానాలలో విజయం సాధించడంతో ఆయనకు ఏం జరిగిందో కూడా అర్థం కావడం లేదు. కనీసం ఓటమికి గల కారణాలను వెతుక్కునేందుకు కూడా జగన్ సిద్ధపడటం లేదు. ఎందుకంటే ఏ కారణం వెతికినా.. చివరకు ఓటమికి ప్రధాన కారణం తనవైపు అన్ని వేళ్లు చూపిస్తుండటమేనని అనుకోవాలి. తన పోకడ వల్లనే వైసీపీ క్యాడర్ దూరమయిందని ఆయనకు తెలిసినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకే ఈసారి అధికారంలోకి వస్తే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెబుతున్నారు. సామాజిక వర్గాల నినాదం కూడా పనిచేయలేదు. అభ్యర్థులను మార్చినా ఫలితం మారలేదు. ఎన్ని కోట్ల రూపాయలు బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో చెప్పిన సమయానికి జమ చేసినా ఈవీఎంల బటన్ మాత్రం తనకు అనుకూలంగా పడలేదు. దీంతో తాను చేసిన తప్పొప్పులను జగన్ లోలోపల సమీక్షించుకునే పరిస్థితికి వచ్చారు. మరోవైపు ఒంటరిపోరాటం కూడా ఓటమికి ఒక కారణంగా ఆయన చూస్తున్నారు. చంద్రబాబు నాయుడు కూటమి గట్టినప్పుడల్లా విజయం సాధించి ముఖ్యమంత్రి అవుతున్నారు. ఓట్లు బదిలీ జరగడంతో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద సరైన విధంగా ఏర్పాట్లు, క్యాడర్ అందుబాటులో ఉండేందుకు పొత్తు ఉపయోగపడుతుందన్నది చంద్రబాబు ఆలోచన కార్యరూపం దాల్చిన తర్వత జగన్ కూడా అర్థమయింది. అందుకే జగన్ ఆలోచనల్లో కూడా మార్పు వస్తున్నట్లు కనిపిస్తుంది. ఈసారి ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే కంటే పొత్తులతో కలసి వెళ్లడం మంచిదన్న అభిప్రాయంతో జగన్ ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీని వల్ల ప్రతిపక్ష బలం పెరగడం అటుంచి.. నైతికంగా మద్దతు లభిస్తుందని ఆయన అభిప్రాయపడుతున్నారు. అయితే ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలన్న



దానిపై జగన్ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. కాంగ్రెస్ తో చేతులు కలపలేరు. అలాగే కూటమిలో ఉన్న బీజేపీని బయటకు తెచ్చి పొత్తు పెట్టుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో జగన్ చూపు వామపక్ష పార్టీలపై పడిందని చెబుతున్నారు. కొన్ని స్థానాలు ఇచ్చి కూటమి ఏర్పాటు చేసుకుంటే తనకు నైతిక బలం పెరుగుతుందని, వాయిస్ కూడా ఎక్కువవుతుందని జగన్ భావిస్తున్నట్లు తెలియవచ్చింది. అయితే ప్రతిపాదన వారి నుంచి వస్తే జగన్ కాదనలేని పరిస్థితిలో ఉన్నారు. జగన్ మాత్రం నేరుగా వారి వద్దకు పొత్తుకు రా.. రా రమ్మని మాత్రం అడగరట. వామపక్షాలు వస్తామంటే కాదనరట. మరి పొత్తులతో వచ్చే ఎన్నికలకు జగన్ సిద్ధమవుతున్నారన్న ప్రచారం మాత్రం ఫ్యాన్ పార్టీలోనే జోరుగా సాగుతుంది.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# ట్రంప్ గెలుపు...మళ్ళీ ప్రధానిగా షేక్ హసీనా ?

అమెరికా ప్రెసిడెంట్ గా డొనాల్డ్ ట్రంప్ గెలవడం అమెరికాతో పాటు ప్రపంచ గమనాన్ని కూడా మార్చేసేదిగా ఉంటుందని అంతా విశ్లేషించుకుంటున్న సంగతి తెలిసిందే. ట్రంప్ బోల్డ్ డెసిషన్స్ బోలెడు తీసుకుంటారు అని పేరు. ఆయన గతంలోనూ అలాగే చాలా సంచలన నిర్ణయాలు తీసుకున్నారు.ఇదిలా ఉంటే ట్రంప్ రాకతో బంగ్లాదేశ్ లో రాజకీయం పూర్తిగా మారుతుందని అంటున్నారు. అదెలా అంటే ఇప్పటికి కొద్ది నెలల క్రితం బంగ్లాదేశ్ లో అనూహ్యమైన రాజకీయ పరిణామాలు జరిగి షేక్ హసీనా తన ప్రధాని పదవిని కోల్పోయి ఇండియాకు చేరుకున్నారు. ఆమె ప్రస్తుతం భారత్ లో ఉంటున్నారు.మరో వైపు బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఆ విధంగా తాత్కాలిక ప్రధానిగా మహమ్మద్ యూనస్ కొనసాగుతున్నారు. షేక్ హసీనా గద్దె దిగడం అలాగే బంగ్లాలో అల్లర్లు రాజకీయం మార్పు వంటి సంఘ్టన వెనక అమెరికా పరోక్ష జోక్యం ఉంది అన్న అనుమానాలు కూడా ఉన్నాయని ప్రచారం సాగింది.జో బైడెన్ హస్తం ఉందని కూడా ప్రచారం సాగింది. ఇక జో బైడెన్ కి అలాగే ప్రస్తుతం ట్రంప్ మీద పోటీ చేసి ఓటమి పాలు అయిన కమలా హారీస్ కి మద్దతుదారుగా అత్యంత ఆప్తుడుగా ఉన్నారని కూడా అంటున్నారు. అంతే కాదు 2016లో ట్రంప్ మొదటిసారి అమెరికా ప్రెసిడెంట్ గా గెలిచినపుడు మహమ్మద్ యూనఫ్ చేసిన వ్యాఖ్యలను కూడా ఇపుడు గుర్తు చేసుకుంటున్నారు.అమెరికా ప్రెసిడెంట్ గా ట్రంప్ విజయంతో తాను శక్తిని కోల్పోయాను అని మాట్లాడలేకపోతున్నాను అని యూనఫ్ నాడు వ్యాఖ్యానించడం ద్వారా ట్రంప్ పట్ల తనకు ఉన్న వ్యతిరేక భావాన్ని వ్యక్తం చేశారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే ఇపుడు ఆయనే తాత్కాలిక ప్రధానిగా ఉన్నారు.ఇపుడు బలమైన నేతగా మరోసారి అమెరికా పెద్దన్న పాత్రలోకి ట్రంప్ వచ్చారు. ఇక అమెరికా ఎన్నికలకు ముందే ట్రంప్ బంగ్లదేశ్ లో హిందువుల ఊచ కోత మీద ఘాటు విమర్శలు చేశారు. హిందువులను హింసించడాన్ని ఆయన తప్పు పట్టారు. ఇలా ఆయన మాట్లాడిన తీరుని చూసినా బంగ్లాలో రాజకీయ పరిణామాలు అక్కడ హిందువుల అగచాట్లు హసీనా పదవీచ్యుతి ఇవన్నీ కూడా ట్రంప్ కి నచ్చనివే అంటున్నారుదాంతో ఆయన కీలకమైన నిర్ణయం దిశగా అడుగులు వేస్తారు అని అంటున్నారు. పైగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి ట్రంప్ కి మంచి దోస్తీ ఉంది. ఇక బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో కూడా మోడీకి మంచి స్నేహం ఉంది. ఆమెను తిరిగి గద్దెనెక్కించే విషయంలో అటు ట్రంప్ ఇటు మోడీ కలసి పనిచేసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.ఇక ట్రంప్ సాధించిన ఘన విజయం పట్ల మాజీ ప్రధాని షేక్ హసీనా ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేయడాన్ని కూడా గమనంలోకి తీసుకుంటే ఆమెకు ట్రంప్ రాక ఎంతటి సంతోషాన్ని కలిగిస్తుందో అర్థం చేసుకోవాలని అంటున్నారు. మొత్తం మీద చూస్తే ట్రంప్ రాకతో బంగ్లాదేశ్ లో పరిణామాలు వేగంగా మారుతాయని షేక్ హసీనా మళ్లీ ప్రధాని అయ్యే అవకాశాలు కూడా ఉంటాయని అంటున్నారు.

# కేన్సర్ కు ప్రధాన కారకాలు ఇవే.. జాగ్రత్త!

### స్థూలకాయం, కుటుంబ చరిత్ర, నిశ్చల జీవనంతో రిస్క్

### పొగాకు నమలడం, పొగతాగడం ప్రమాదకరం

### డీజిల్ వాహనాల వ్యర్థాలు, అనారోగ్యకర ఆహారం పట్ల జాగ్రత్త

సమాజాన్ని పట్టి పీడిస్తున్న జబ్బులలో కేన్సర్ అత్యంత కీలకమైనది. ప్రతి ఒక్కరూ దీని గురించి మెరుగైన అవగాహనతో ఉండడం వల్ల, దీని బారిన పడకుండా చూసుకోవచ్చు. అసలు ఇది ఎందుకు వస్తోంది? అనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ, పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. 2025 నాటికి భారత్ ను కేన్సర్ పట్టి పీడిస్తుందంటూ 2022లో బీఎంసీ కేన్సర్ లో ప్రచురితమైన ఓ అధ్యయనం హెచ్చరించింది. భారతీయులకు ప్రధానంగా ఐదు రకాల కేన్సర్లు ముప్పుగా పరిణమించాయి. లంగ్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, ఈసోఫాజియస్ కేన్సర్, ఓరల్ కేన్సర్, స్టొమక్ కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. వీటికి వైద్యులు చెబుతున్న కారణాలు ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.



**లంగ్ కేన్సర్**

సిగరెట్ల అలవాటు లంగ్ (ఊపిరితిత్తులు) కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంటోంది. మరి సిగరెట్ తాగని వారిలోనూ ఇటీవలి కాలంలో ఈ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆస్బెస్టాస్, ఆర్సెనిక్, సిలికా, డీజిల్ వాహనాలు విడుదల చేసే పొగ లంగ్ కేన్సర్ కు కారణమవుతున్న ఇతర ముఖ్య కారకాలు. కనుక వీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కుటుంబంలో కేన్సర్ చరిత్ర ఉంటే, వారసులకు కూడా వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. మొత్తం కేన్సర్ కేసుల్లో లంగ్ కేన్సర్ కేసులు 6 శాతంగా ఉంటున్నాయి.

**బ్రెస్ట్ కేన్సర్**

మన దేశంలో నమోదవుతున్న మొత్తం కేన్సర్ కేసుల్లో బ్రెస్ట్ కేన్సర్ కేసులు 13 శాతంగా ఉంటున్నాయి. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన (పోస్ట్ మెనోపాజ్) మహిళల్లో దీని రిస్క్ ఎక్కువ. కానీ, యువతుల్లోనూ ఇది వెలుగు చూస్తోంది. వారసత్వంగా బీఆర్ సీఏ1, బీఆర్ సీఏ2 జీన్స్ మ్యుటేషన్ ఉన్న వారిలోనూ దీని రిస్క్ ఎక్కువ. అధిక బరువు, హార్మోన్ల రీప్లేస్ మెంట్ థెరపీ, శారీరకంగా కదలికల్లేని జీవనం దీనికి కారణమవుతున్నాయి.

**ఈసోఫాజియల్ కేన్సర్**

అన్న వాహికకు వచ్చేది ఇది. పొగాకు నమిలే అలవాటు, పొగతాగడం వల్ల దీని రిస్క్ ఎక్కువ ఉంటుంది. అచలేసియా అనే మెడికల్ కండీషన్ వల్ల కూడా ఇది వస్తుంది. అచలేసియా అనేది అన్న వాహిక కండరాలకు సంబంధించి సమస్య. అన్నవాహికలో నరాలు దెబ్బతినడం వల్ల కూడా అచలేసియా వస్తుంది. అనారోగ్యకర ఆహార సేవనం, స్థూలకాయం, కొన్ని రకాల ఆహార కెమికల్స్ కూడా దీనికి కారణమవుతాయి.

**ఓరల్ కేన్సర్**

గొంతులో వచ్చే కేన్సర్ కు ఎక్కువ శాతం పొగాకు నమిలే అలవాటే కారణంగా ఉంటోంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పీవీ) వల్ల కూడా ఓరల్ కేన్సర్ వస్తుందని ఇటీవలే అధ్యయనాలు గుర్తించారు. హెచ్ పీవీ అనేది స్త్రీలలో గర్భాశయ ముఖద్వార కేన్సర్ కు కారణమయ్యేది. నోటితో చేసే శృంగార పనులతో ఇది గొంతు కేన్సర్ కు దారితీస్తుంది. అల్ట్రావయలెట్ కిరణాలు, స్థూలకాయం వల్ల కూడా రావచ్చు.

**స్టొమక్ కేన్సర్**

గ్యాస్ట్రో ఈసోఫాజియల్ రిఫ్లక్స్ అనే సమస్య స్టొమక్ కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంది.ద

హెలికో బ్యాక్టర్ పైలోరి (హెచ్ పైలోరి) అనే బ్యాక్టీరియాతో వచ్చే ఇన్ఫెక్షన్ కూడా దీనికి కారణమవుతుంది. పొట్టలో పాలిప్స్ ఉన్నా, అవి కేన్సర్ కు దారితీయవచ్చు. అన్ని కేన్సర్లలోనూ స్థూలకాయం, నిశ్చల జీవనం, కుటుంబ చరిత్ర ప్రధాన కారణాలుగా ఉంటున్నాయి.

# శరీరంలో అత్యంత ముఖ్యమైన జాయింట్ ఇది.. దీని పట్ల జాగ్రత్త

### జీవిత కాలంలో 80 శాతం బరువును మోసే మోకీలు

### వృద్ధాప్యంలో మోకీలు శస్త్రచికిత్స వద్దనుకుంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలి

### నడక, ఈత, సైక్లింగ్ వ్యాయామాలకు పరిమితం కావాలి

మన శరీర బరువును మోసే అత్యంత ముఖ్యమైన కీలు.. మోకీలు. 15–20 ఏళ్ల క్రితంతో పోలిస్తే నేడు మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఎందుకని అని విశ్లేషిస్తే ఎన్నో విషయాలు బోధపడతాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ మోకీలు పట్ల అశ్రద్ధ పనికిరాదని, దీన్ని జాగ్రత్తగా చూసుకుంటే వృద్ధాప్యంలో శస్త్రచికిత్సల అవసరం ఏర్పడదని నిపుణులు సూచిస్తున్నారు.



మన రోజువారీ జీవితంలో నడకతోపాటు, బరువులు మోయడం, ప్రతి కదలికలోనూ మోకీలు సేవలు కీలకంగా పనిచేస్తుంటాయి. మన జీవిత కాలంలో 80 శాతం బరువును మోకీలే మోస్తుంటుంది. మెట్లు ఎక్కడం, నడవడమే కాదు.. వంగినప్పుడు, జంప్ చేసినప్పుడు, డ్యాన్స్ చేసినప్పుడు, బరువులు ఎత్తినప్పుడు మోకీలు సేవలు కీలకంగా మారతాయని డాక్టర్ శ్రీరామ్ నెనే తెలిపారు.

మోకీలు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని రకాల వ్యాయామాలు తప్పకుండా చేసుకోవాలి. ఈత కొట్టడం, నడవడం, సైకిల్ తొక్కడం ఇవన్నీ మేలు చేస్తాయి. ఫిజియోథెరపిస్ట్ ని ఒకసారి కలిస్తే నీ స్ట్రెంతెన్ ఎక్సర్ సైజ్ లను చేసి చూపిస్తారు. ఆ తర్వాత రోజువారీగా ఇంట్లోనే చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి యూట్యూబ్ లో వీడియోలు కూడా లభిస్తాయి.

బరువులు ఎత్తడం తదితర కఠిన వ్యాయామాలు చేయడానికి ముందు మోకాళ్ల గురించి ఒక్కసారి ఆలోచించాలి. ఒకేసారి అధిక బరువు వేయకుండా క్రమంగా పెంచుకుంటూ వెళ్లాలి. జాగింగ్, ఫుట్ బాల్ బాస్కెట్ బాల్ వంటి వాటికి దూరంగా ఉండాలి. వీటి కారణంగా మోకీలుకి గాయాలు అవుతాయి. బరువులు ఎత్తేటప్పుడు మోకాలికి బ్రేస్ వేసుకోవాలి.

ఇక మోకీలుపై అధిక బరువు పడకుండా ఉండాలంటే, శరీర బరువు పరిమితికి మించి లేకుండా చూసుకోవాలి. సరైన పాదరక్షలు ధరించాలి. కనీసం గంటకు ఒకసారి అయినా లేచి రెండు నిమిషాలపాటు నడవాలి.

# ప్రభాస్ హీరోయిన్.. సుధీర్ కు నో చెప్పిందా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ హను రాఘవపూడి కాంబోలో పీరియాడికల్ యాక్షన్ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్న ఆ సినిమా.. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్ తో రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మేకర్స్.. పూజా కార్యక్రమాలు జరిగిన రోజు కాన్సెప్ట్ పోస్టర్ రిలీజ్ చేసి మూవీపై అంచనాలు క్రియేట్ చేశారు.అదే సమయంలో టాలీవుడ్ కు కొత్త హీరోయిన్ ను పరిచయం చేస్తున్న విషయం తెలిసిందే. ఇన్ స్టాగ్రామ్ స్టార్ గా ఫుల్ పాపులర్ అయిన ఇమాన్వీని ప్రభాస్ సరసన హీరోయిన్ గా సెలెక్ట్ చేశారు డైరెక్టర్ హను రాఘవపూడి. ఇమాన్వీ అందం, టాలెంట్ కలిగిన అమ్మాయి అని ఇప్పటికే చెప్పారు. ఆమె డ్యాన్స్ వీడియోలు చూశానని, అందుకే ఒక అవకాశం ఇవ్వాలనుకున్నానని తెలిపారు.ప్రస్తుతం ప్రభాస్– హను సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రీసెంట్ గా కంప్లీట్ అయిన ఓ సాంగ్ లో ఇమాన్వీ తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. మూవీ టీమ్ అంతా సాటిస్ఫై అయినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ న్యూస్ వైరల్ అవుతోంది. ఇమాన్వీని సుడిగాలి సుధీర్ తన మూవీలో హీరోయిన్ గా నటించమని కాంటాక్ట్ అయ్యారట. కమెడియన్ గా మంచి క్రేజ్ సంపాదించుకున్న సుధీర్.. ఇప్పుడు హీరోగా గోట్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలో హీరోయిన్ గా ఇమాన్వీని తీసుకుందామని సుధీర్ అనుకున్నట్లు రీసెంట్ గా మరో కమెడియన్ గెటప్ శ్రీను ఓ కార్యక్రమంలో రివీల్ చేశారు. ఇన్ స్టా రీల్స్ చూసి ఆమెను సుధీర్ కాంటాక్ట్ అవ్వగా.. ఆమె గోట్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదని తెలిపారు. ఆ తర్వాత ప్రభాస్, హను రాఘవపూడి మూవీ పూజా కార్యక్రమాల్లో ఇమాన్వీని చూసి సుధీర్ కాంటాక్ట్ అయింది ఆమెనే కదా అని గుర్తుపట్టానని చెప్పారు. అప్పుడు సుధీర్ కు ఆ విషయం చెప్పగా, ఆయన షాక్ అయ్యాడని గెటప్ శ్రీను తెలిపారు. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సుధీర్ ను తక్కువ చేయడం కాదని.. ప్రభాస్ పక్కన ఛాన్స్ ఎవరైనా వదులుకుంటారా అని నెటిజన్లు అంటున్నారు.అదే సమయంలో ఇమాన్వీ సినిమాల్లోకి రావాలని ముందే ఫిక్స్ అయినట్లు ఉన్నారని.. కానీ భారీ ప్రాజెక్ట్ తో ఎంట్రీ ఇవ్వాలని అనుకున్నారేమోనని కామెంట్స్ పెడుతున్నారు. అందుకే సుధీర్ మూవీకి నో చెప్పి ఉంటారని అంచనా వేస్తున్నారు. ఏదేమైనా డెబ్యూ మూవీతో ట్రెండింగ్ హీరోయిన్ గా మారారని చెబుతున్నారు. మరి ఫస్ట్ సినిమాతో ఇమాన్వీ ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.



ప్రతి వార్డ్‌రోబ్‌కి కావాల్సింది ఆకాంక్ష పూరి డ్రెస్



కత్రినా కైఫ్ నవరాత్రి లుక్ అభిమానులను విస్మయానికి గురిచేస్తుంది



# రోలెక్స్.. ఫ్యాన్స్ ఆకలి తెలిసేలా చేసిందా..?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తన లేటెస్ట్ మూవీ కంగువతో త్వరలో ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేయబోతున్నారు. శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్ లో నవంబర్ 14న రిలీజ్ అవుతుంది. ఈ సినిమాను హిందీలో గట్టిగానే ప్రమోట్ చేస్తున్నారు సూర్య అండ్ టీం. కోలీవుడ్ సినిమాలు హిందీ వెర్షన్ రిలీజ్ అవుతున్నా కూడా తెలుగు సినిమాలు చేసే రేంజ్ లో ప్రమోషన్స్ చేయట్లేదు అన్న టాక్ ఉని. అందుకే తమిళ సినిమాలు ఎక్కువగా హిందీ లో ఎక్కువ ఇంపాక్ట్ క్రియేట్ చేయలేకపోతున్నాయి. సరైన ప్రమోషన్స్ లేకపోవడం వల్లే అలా జరుగుతుందని గుర్తించిన కంగువ టీం ఎక్కువ ఫోకస్ అక్కడ చేయాలని ఫిక్స్ అయ్యింది.

ఈ క్రమంలో సూర్య కంగువ టీం ముంబైలో ప్రమోషన్స్ మొదలు పెట్టింది. ఐతే ఈ సందర్భంగా కంగువ సినిమా తీయడానికి వెనక రీజన్ వెల్లడించారు సూర్య. హాలీవుడ్ సినిమాలు చూస్తున్న టైం లో మనం ఎందుకు ఇలాంటి సినిమాలు చేయలేకపోతున్నా అని భావన కలిగింది. అందుకే శివ కథ చెప్పగానే ఓకే చేశానని అన్నారు. కెరీర్ లో సూరరై పోట్రు ముందు కథల విషయంలో రకరకాల ఆలోచనలు ఉన్నాయి. ఎప్పుడైతే సూరరై పోట్రు చేశానో అప్పటి నుంచి మంచి కథలు వస్తున్నాయని అన్నారు.ఇక రోలెక్స్ పాత్ర గురించి మొదటిసారి స్పందించిన సూర్య రోలెక్స్ రోల్ కి ఈ రేంజ్ రెస్పాన్స్ వస్తుందని అసలు ఊహించలేదు. హాఫ్ డే పూర్తి చేసిన ఈ పాత్ర ఈ రేంజ్ రెస్పాన్స్ అందుకోవడం తనని సర్ ప్రైజ్ చేసిందని అన్నారు. లోకేష్ కనకరాజ్ ఈ పాత్రని చాలా బాగా రాసుకున్నారు. కంగువ సినిమా ప్రేక్షకులకు ఒక మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని అన్నారు సూర్య. 1000 ఏళ్ల నాటి కథతో కంగువ ఆడియన్స్ ను సర్ ప్రైజ్ చేస్తుందని అన్నారు సూర్య.సూర్య సరసన దిశా పటాని హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నారు. కంగువ సినిమా మీద సూర్య చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఈ సినిమా తో సూర్య మరోసారి తన విశ్వరూపం చూపించనున్నారని తెలుస్తుంది. సూర్య కొన్నాళ్లుగా మాస్ రోల్స్ కి దూరంగా ఉన్నారు. ఐతే అందుకే విక్రం సినిమాలో రోలెక్స్ పాత్రలో అదరగొట్టారు. సూర్య ఫ్యాన్స్ కి ఆకలి తెలిసేలా చేసింది రోలెక్స్ పాత్ర. సో ఫుల్ లెంగ్త్ రోల్ లో సూర్య రోలెక్స్ గా కనిపిస్తే ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే లెక్క.